సూర్య
17 వ వసంతంలోకి
వైయస్సార్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా
ఆదివారం 11 ఫిబ్రవరి 2024 : పేజీలు 11

# రాష్ట్రం బాగుపడాలంటే టిడిపి రావాలి



**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్:** రాష్ట్రం అప్పుల నుండి బయట పడాలంటే సైకిల్ గుర్తుకు ఓటేయాలని మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి, యువనాయకులు నంద్యాల కొండారెడ్డి తెలిపారు. బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం 64 వ రోజు ప్రొద్దుటూరు మండల పరిధిలోని కొత్తపల్లె పంచాయతీలో (4 వ రోజు) లక్ష్మీ నగర్,ఆటో నగర్ నందు తెలుగుదేశం పార్టీ ప్రవేశపెట్టిన మిగతా 2లో

## కలసపాడు మీదుగా విజయవాడకు బస్సును ప్రారంభించిన ఎమ్మెల్యే



## కడప ఉక్కు కోసం భూపేష్ రెడ్డి పాదయాత్ర



## మరోసారి అవకాశం ఇస్తే మరింత అభివృద్ధి చేస్తా : ఎమ్మెల్యే రాచమల్లు



# సార్వత్రిక ఎన్నికలకు సన్నద్ధంకండి

- అందరూ గట్టిగా పనిచేయాలి
-ఎలాంటి ఘటనలకు తావులేకుండా ఎన్నికలు జరిగేలా ప్రణాళికా బద్ధంగా బందోబస్తు ఏర్పాటు చేయాలి
-మైదుకూరు, బద్వేలు నియోజకవర్గాల పోలీస్ అధికారులకు, సిబ్బందికి కార్యాచరణ ప్రణాళికపై దిశానిర్దేశం..
- ఎస్పి సిద్దార్థ్ కౌశల్..




**కడప బ్యూరో మేజర్ న్యూస్:** రానున్న సార్వత్రిక ఎన్నికలకు పోలీస్ అధికారులు, సిబ్బంది సర్వసన్నద్ధం కావాలని, ఎలాంటి ఘటనలకు తావులేకుండా ముందస్తు ప్రణాళికతో బందోబస్తు ఏర్పాటు చేయాలని జిల్లా ఎస్.పి సిద్దార్థ్ కౌశల్ ఐ.పి.ఎస్ ఆదేశించారు. వర్క్ షాప్ లో భాగంగా స్థానిక పెన్నార్ పోలీస్ కాన్ఫరెన్స్ హాలులో మైదుకూరు, బద్వేలు అసెంబ్లీ నియోజకవర్గాల పోలీస్ అధికారులు, సిబ్బందికి ఎన్నికల నేపథ్యంలో కార్యాచరణ ప్రణాళికపై జిల్లా ఎస్.పి దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్.పి మాట్లాడుతూ క్రిటికల్(క్లిష్టతర/సమస్యాత్మక) పోలింగ్ కేంద్రాలు, ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. గత ఎన్నికల్లో నేరాలకు పాల్పడ్డ వారిపై ప్రత్యేక నిఘా ఉంచాలని ఆదేశించారు. మద్యం, నగదు తో ఓటర్లను ప్రలోభ పెట్టే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ట్రబుల్ మాంగర్లు, రౌడీ షీటర్ల కదలికలపై ప్రత్యేక నిఘా ఉంచాలని ఆదేశించారు. గ్రామాల ప్రజలతో సత్సంబంధాలు పెంపొందించుకుని సమస్యల గురించి ముందస్తు సమాచారం సేకరిస్తుండాలన్నారు. ఏదైనా సంఘటన జరిగినపుడు వెంటనే ఉన్నతాధికారులకు తెలియచేయాలన్నారు. కార్యక్రమంలో అదనపు ఎస్.పి (అడ్మిన్) లోసారి సుధాకర్, ఏ.ఆర్ అదనపు ఎస్.పి ఎస్.ఎస్.ఎస్.వి కృష్ణారావు, మైదుకూరు డి.ఎస్.పి ఎస్.ఆర్ వంశీధర్ గౌడ్, సి.ఐ లు, ఎస్.ఐ లు, సెక్టార్ పోలీస్ ఆఫీసర్లు, స్పెషల్ బ్రాంచ్, ఎలక్షన్ సెల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# జగనన్నతోనే అభివృద్ధి సాధ్యం

-ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్ రెడ్డి



**ములకలచెరువు, మేజర్ న్యూస్:** ములకలచెరువు మండలంలోని మద్దినాయునిపల్లి, పక్కిరెడ్డిగారిపల్లి గ్రామాలలో శనివారం తంబళ్లపల్లె ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్ రెడ్డి గడపగడపకు కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా మహిళలు ప్రత్యేక హారతులు తీసి,పూలమాలవేసి గ్రామస్తులు, వైసిపి నాయకులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా గ్రామాలలో గడపగడపకు తిరుగుతూ ప్రభుత్వం అందించిన సంక్షేమ అభివృద్ధి ఫలాలు అందుతున్నాయా, సమస్యలు ఏమైనా ఉన్నాయా, అర్హులైన వారికి వృద్ధాప్య, వితంతు వికలాంగుల పెన్షన్లు అందుతున్నాయా, ఇల్లు లేనివారికి సొంత ఇల్లు మిగతా 2లో

# భారీఎత్తున మద్యం స్వాధీనం

**పులివెందుల క్రైమ్ మేజర్ న్యూస్ :** పులివెందుల రోడ్డు కణంపల్లి చెక్పోస్ట్ వద్ద చెక్ పోస్ట్ వాహనాల తనిఖీలలో భాగంగా భారీ ఎత్తున హర్యానా రాష్ట్రానికి చెందిన మద్యం బాటిలను పోలీసులు స్వాధీనపరుచుకోవడం జరిగింది. వివరాలకు వెళితే కడప జిల్లా ఎస్పీ మౌఖిక ఆదేశాలమేరకు, ఎస్డిపిఓ పులివెందుల వారి ఆదేశాలమేరకు పులివెందుల అర్బన్ పోలీసు స్టేషన్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీసు శంకర్ రెడ్డి , సబ్ ఇన్స్పెక్టర్, అరుణ్ రెడ్డి, స్పెషల్ బ్రాంచి సబ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసులు రెడ్డి, స్పెషల్ బ్రాంచి సిబ్బంది, తమ సిబ్బందితో పాటు శనివారం ఉదయం 10.00 గంటలకు నుండి కదిరి- పులివెందుల రోడ్ లోని కనంపల్లి గ్రామం వద్ద గల చెక్ పోస్ట్ వద్ద వాహనాలను తనిఖీ చేస్తుండగా కదిరి వైపు నుండి ఒక బొలెరో వాహనము ఒక ఐచ్చర్ వాహనములు రాగా వాటిని ఆపి తనిఖీచేసి, చూడగా మిగతా 2లో



## ఎమ్మెల్యే దృష్టికి తాగునీటి సమస్య



**రైల్వేకోడూరు మేజర్ న్యూస్:** రైల్వేకోడూరు మండలంలోని ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు స్వగ్రామమైన రెడ్డివారిపల్లి త్రిమూర్తినగర్‌లో తాగునీటికి స్థానికులు ఇబ్బందులు పడటంతో ఎమ్మెల్యే దృష్టికి తీసుకు పోగా,మూడు లక్షల యాభైవేల రూపాయల జడ్పిటిసి నిధులతో నూతన బోర్‌కు ఏర్పాటుచేసి ఎమ్మెల్యే పూజా కార్యక్రమాలు నిర్వహించి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ సలహా మండలీ చైర్మన్ పంజం సుకుమార్ రెడ్డి,ఉపసర్పంచ్ తోట శివసాయి, జడ్పీటీసీ పాలెం కోట రత్నమ్మ, పట్టణ అధ్యక్షుడు సిహెచ్ రమేష్, అనంత రాజుపేట ఎంపీటీసీ బండారు మల్లికార్జున,నగిరిపాడు శివారెడ్డి, వైసీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## క్రికెట్ టోర్నమెంట్ను ప్రారంభించిన రితేష్ రెడ్డి



**పోరుమామిళ్ల మేజర్ న్యూస్:** పోరుమామిళ్ల లోని డిగ్రీ కళాశాల మైదానంలో బద్వేల్ నియోజకవర్గ క్రికెట్ టోర్నమెంటును నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ యువ నాయకులు రితేష్ రెడ్డి ప్రారంభించారు. పోరుమామిళ్ల మండలం రంగసముద్రం1 కల్వకురి రమణ ఆధ్వర్యంలో బద్వేల్ నియోజకవర్గ మెగా ప్రీమియం లీగ్ క్రికెట్ టోర్నమెంట్ ను నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా రితేష్ రెడ్డి మాట్లాడుతూ క్రీడల్లో పాల్గొన్న క్రీడాకారులు గెలుపు ఓటములను సమానంగా స్వీకరించాలన్నారు. క్రీడాకారులు ఐకమత్యంతో కలిసిమెలిసి సోదరభావంతో క్రీడలు ఆడాలన్నారు. మొదటి బహుమతి 50016/-రూ, రెండవ బహుమతి 30016/-, మూడవ బహుమతి 15016/-రూ, నిర్వహించడం జరిగింది. క్రీడాకారులందరూ క్రీడ స్ఫూర్తిగా ఆడాలన్నారు. ఈ కార్యక్రమంలో బద్వేల్ మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ చేన్న రాయుడు, రంతు, నడిపి వెంకటసుబ్బయ్య, తెలుగు యువత మండల అధ్యక్షుడు సీత వెంకటసుబ్బయ్య, కరిముల్లా అన్వర్ తదితరులు పాల్గొన్నారు.

## కలసపాడు మీదుగా విజయవాడకు బస్సును ప్రారంభించిన ఎమ్మెల్యే



**కలసపాడు, మేజర్ న్యూస్ :** ఎన్నో ఏండ్లుగా కలసపాడు నుండి విజయవాడకు వెళ్లాలంటే ఎంతో ప్రయాసపడి ఇటు గిద్దలూరు అటు పోరుమామిళ్ల వెళ్తే తప్ప ప్రయాణికులు ప్రజలు విద్యార్థులు పడుతున్న అవస్థలను గుర్తించిన బద్వేల్ ఎమ్మెల్యే డాక్టర్ సుధా కలసపాడు మండల ప్రజల ఆకాంక్షను తీర్చేందుకు శనివారం సాయంత్రం బద్వేల్ డిపో నుండి ఆర్టీసీ బస్సును ప్రారంభించడం పై ప్రజలు ప్రయాణికులు విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు. ఈ బస్సు బద్వేల్ నుండి పోరుమామిళ్ల మీదుగా కలసపాడు నుండి గిద్దలూరు మార్కాపురం రూట్లో విజయవాడకు వెళుతుందని అధికారులు తెలిపారు. కలసపాడు మండల స్థానికులు ప్రయాణికులు మండల ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు బద్వేల్ ఆర్టీసీ డిపో మేనేజర్ , ప్రజా ప్రతినిధులు అధికారులు బద్వేల్ నియోజకవర్గ వైసిపి నాయకులు ఆర్టీసీ సిబ్బంది పాల్గొన్నారు.

## గంగమ్మ దేవత ఆలయ ధర్మకర్తల మండలి సభ్యులకు దరఖాస్తులు ఆహ్వానం

**లక్కిరెడ్డిపల్లె మేజర్ న్యూస్ :** మండలంలోని అనంతపురం గ్రామంలో వెలసిన శ్రీ శ్రీ శ్రీ అనంతపురం గంగమ్మ దేవత ఆలయము ధర్మకర్తల మండలి సభ్యులకు దరఖాస్తులును ఆహ్వానిస్తున్నట్లు దేవాదాయ ధర్మాదాయ కర్నూల్ ఉప కమిషనర్ గురుప్రసాద్ నోటిఫికేషన్ విడుదల చేసినట్లు ఆలయ ప్రత్యేక అధికారి రవీంద్ర రాజు శనివారం తెలియజేశారు.ఈ మేరకు దేవాధాయ ధర్మాదాయ శాఖ నుండి గంగమ్మ ఆలయ కార్యాలయానికి నూతన నియామక ఉత్తర్వులు వెలువడ్డాయి అని,20 రోజుల లోపు సభ్యులు దరఖాస్తులు చేసుకునే అవకాశం ఉందని రవీంద్ర రాజు తెలిపారు.దరఖాస్తులు చేసుకున్న వారు దేవాదాయ ధర్మాదాయ కర్నూల్ ఉప కమిషనర్ కార్యాలయంలో అందజేయాలని ప్రత్యేక అధికారి రవీంద్ర రాజు తెలిపారు.

## రాష్ట్రం బాగుపడాలంటే టిడిపి రావాలి

**(మొదటి పేజీ తరువాయి)** సంక్షేమ పథకాల ముందస్తు మానిఫెస్టోని ఇంటింటా తిరిగి ప్రచారం చేశారు. సైకిల్ గుర్తుకు ఓటేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెదేపా కడప పార్లమెంట్ సెక్రెటరీ సిద్దారెడ్డి నాగముని రెడ్డి, తెదేపా పట్టణ మాజీ అధ్యక్షుడు ఘంటసాల వెంకటేశ్వర్లు, బచ్చుల ప్రతాప్, స్థానిక నాయకులు వార్డ్ మెంబర్ ఇస్మాయిల్ మాజీ ఎంపీటీసీలు పేట రమణ ఖదీర్ సహదేవుడు పుల్లయ్య సుబ్రమణ్యం సేక్ష కులాయప్ప సుబ్బారెడ్డి వల్లి షరీఫ్ పట్నం పవన్ కుమార్ చంద్రశేఖర్ రెడ్డి బద్వేలి ఎల్లారెడ్డి ఆరవేటి రాజ అన్నారం దస్తగిరి రెడ్డి నాగేష్ బచ్చుల ప్రతాప్, వద్ది బాలుడు మార్తల గురివిరెడ్డి ద్వార్శల రాఘవ రెడ్డి అర్కటవేముల కృష్ణారెడ్డి శ్రీధర్ రెడ్డి గోపవరం లక్ష్మణ్ పాములేటి నర్సింహులు ఎరన్న ఆమీన్ బద్వేలి రవీంద్రారెడ్డి చెల్లుబోయిన రామకృష్ణ వద్దిరెడ్డి రామముని రెడ్డి చీమల రాజశేఖర్ రెడ్డి, సుబ్బారెడ్డి సీతంపల్లె వర్రా చంద్రమోహన్ సిగినేని కొండారెడ్డి పిట్టి రాజేష్ జమడక శిఖామణి, సుబ్బారెడ్డి పల్లేటి రాముడు దస్తగిరి రెడ్డి రిటైర్డ్ లెక్చరర్ జిసిపుల్లయ్య ప్రతాపరెడ్డి గుండ్లూరు రమణ పల్లా శంకర్ నారాయణ ద్వార్శల ఈశ్వర్ రెడ్డి శ్రీరామమూర్తి మార్తల సుధాకర్ రెడ్డి మార్తల శ్రీనివాసులరెడ్డి నంద్యాల ప్రసాద్ రెడ్డి నంద్యాల హనుమంత్ రెడ్డి నంద్యాల భార్గవ్ రెడ్డి నంద్యాల ముకుంద్ రెడ్డి ఆవుల జయరామకృష్ణారెడ్డి చిన్నశెట్టి పల్లె నరసింహా రెడ్డి చంద్రమోహన్ రెడ్డి రిటైర్డ్ ఆర్మీ వెంకటయ్య నాగార్జున రాచమల్ల శ్రీను భగత్ సింగ్ కాలనీ శంకర్ ధనిరెడ్డి శ్రీనివాసుల రెడ్డి ద్వార్శల వెంకటరామరెడ్డి ప్రసాద్ ఆంజనేయులు తలారి పుల్లయ్య తలారి రమేష్ రమణా రెడ్డి కేశేపల్లి నాగరాజు కేశేపల్లి పరమేష్, టిఎన్ఎస్ఎఫ్ రాజేష్ మోష గూడామల్లి ఈశ్వరరెడ్డి పొట్టిపాడు ప్రతాప్ శిలివేరు వెంకటసుబ్బయ్య పసుపుల గంగులయ్య ప్రతాప్ రెడ్డి ఈశ్వర్ రెడ్డి నగర్ రామచంద్రా రెడ్డి చౌటపల్లె రమణారెడ్డి కాచన శ్రీను చెన్నమరాజు పల్లె వెంకట సుబ్బయ్య వెంకటస్వామి నాగాముని రెడ్డి రామ్మూర్తి నాయుడు భోగాల గంగిరెడ్డి కాట్ రెడ్డి మోటూరు శ్రీనివాసులు దొడియం వెంకటసుబ్బారెడ్డి బిబాబు మైనార్టీ నాయకులు మదార్, గఫార్, శామీర్, షరీఫ్ పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులు మెచ్చిన ఉత్తమ అధికారి మార్తాల వెంకట కృష్ణారెడ్డి

**కడప బ్యూరో మేజర్ న్యూస్ :** పాఠశాల విద్య కడప ప్రాంతీయ సంయుక్త సంచాలకులుగా అదనపు బాధ్యతలు నిర్వహిస్తూ ఏపీ మోడల్ స్కూల్, సీబీఎస్ఈ జాయింట్ డైరెక్టర్ గా వెళు తున్న మార్తాల వెంకట కృష్ణారెడ్డిని వివిధ సంఘాల ఉపాధ్యాయ బృందం తోపాటు స్కౌట్స్ అండ్ గైడ్స్ ఉపాధ్యాయులు, మోడల్ స్కూల్స్ ప్రిన్సిపాల్స్ శనివారం ఉదయం కడపలో ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు. దాదాపు ఐదు సంవత్సరాల పాటు ఆర్జేడిగా విద్యాభివృద్ధికి, ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి, విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు విశేష కృషి చేశారని ఈ సందర్భంగా వారు ఆయన చేసిన సేవలను కొనియాడారు. ప్రధానోపాధ్యాయులకు, ఉపాధ్యాయులకు, విద్యా క్షేత్రంలోని అధికారులందరికీ మార్గ నిర్దేశం చేయడంలో ఆయనకు సాటి మరొకరు లేరన్నారు. వృత్తి నందు క్రమశిక్షణ, పారదర్శకత, నిబద్ధతతో పనిచేసిన వ్యక్తిత్వం ఆయనదన్నారు. ఈ సందర్భంగా మార్థాల వెంకటకృష్ణారెడ్డి మాట్లాడుతూ తన వృత్తి నిర్వహణలో సహకరించిన విద్యాశాఖ అధికారులతో పాటు అన్ని విభాగాల అధికారులకు,ఉపాధ్యాయులకు, సిబ్బందికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్ కొండూరు శ్రీనివాసరాజు, ప్రధానోపాధ్యాయులు మడితాటి నరసింహారెడ్డి, వేణుగోపాలరావు, అనంతపురం జిల్లా వైఎస్ఆర్సిపి నాయకులు ఓబుళపతి, కడప వైఎస్ఆర్టిఎఫ్ నాయకులు ప్రసాద్ రెడ్డి, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ రేఖ, స్కౌట్ అధికారులు వెంకటసుబ్బయ్య, శంకర్ రెడ్డి, బాలసుందరం, లక్ష్మీకర్ తదితరులు పాల్గొన్నారు..



## జగనన్నతోనే అభివృద్ధి సాధ్యం

**(మొదటి పేజీ తరువాయి)** ప్రభుత్వం నుండి మంజూరయ్యాయా గ్రామాలలో ఏవైనా సమస్యలు ఉన్నాయా అనే విషయాలపై ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి ప్రజలకు ఇచ్చిన హామీలనే కాకుండా మరిన్ని ప్రజా సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు అందుబాటులోకి తెచ్చినట్లు తెలిపారు. నిత్యము ప్రభుత్వం ప్రజల పక్షాన నిలబడుతోందని, ప్రజలకు కావలసిన అవసరాలను ఎప్పటికప్పుడు నెరవేరుస్తున్నట్లు తెలిపారు. ప్రజలకు అన్ని రంగాలలో తోడ్పాటునందిస్తున్న వైకాప ప్రభుత్వాన్ని మళ్లీ ప్రజలు ఆదరించాలని, మరింత అభివృద్ధి చేసేందుకు ప్రజలు తోడ్పాటు నందించాలని కోరారు. వచ్చే ఎన్నికల్లో మళ్లీ వైకాపా పార్టీని గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీపీ సాయి లీల ఉమామహేష్, సర్పంచులు కృష్ణమూర్తి,విష్ణువర్ధన్ రెడ్డి, జయచంద్ర కుమార్, విజయ రవి శేఖర్, ఎంపీడీవో పోలప్ప, మండల స్థాయి అధికారులు, వైకాపా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## భారీఎత్తున మద్యం స్వాధీనం

**(మొదటి పేజీ తరువాయి)** సదరు లగేజి వాహనంలలో ఎలాంటి లైసెన్స్/అనుమతులు లేకుండా అధిక ధరలకు అమ్ముకొనుటకు గాను అక్రమముగా పెద్ద ఎత్తున హర్యాన రాష్ట్రముకు చెందిన మద్యంను రవాణా చేస్తుండిన ఎడుగురిని అదుపులోనికి తీసుకొని వారి నుండి ఒక బొలెరో వాహనము ఒక ఐచ్చర్ వాహనము మరియు సుమారు రూ. 5,50,000/- లు విలువ చేసే 750 ఎం ఎల్ పరిమాణము గల 390 బాటిళ్ళను మరియు 180 ఎం ఎల్ గల 575 బాటిళ్ళను స్వాధీన పరుచుకోవడము జరిగినదని, నిందితుల వివరాలు తెలియజేస్తూ

1)రాగిపాటి మహబూబ్ బాష(39)తండ్రి: మస్తాన్, బ్రాహ్మణ పల్లి రోడ్ పులివెందుల టౌన్, 2)బండి శ్రీనాథ్ రెడ్డి, తండ్రి: నాగేశ్వర్ రెడ్డి, అంభకపల్లి గ్రామం, లింగాల మండలం చిన్న 3) చావిడి నాగరాజు, తండ్రి: కొండయ్య, డోర్ నెంబర్ .4-2-55, మారుతి హాల్ వీధి, పులివెందుల టౌన్ 4)షేక్ సుభాన్, తండ్రి :మహబూబ్ బాష, ఎస్బిఐ కాలనీ-2 లైన్, హెచ్ పి గ్యాస్ దగ్గర. పులివెందుల. 5) మాచిరెడ్డి మదన్ మోహన్ రెడ్డి, తండ్రి : వెంకట రెడ్డి, బాలయ్య గారి పల్లి, పెండ్లిమర్రి మండలం. 6)కంభటి హరి కృష్ణ, తండ్రి: రామ క్రిష్ణ, మల్లేపల్లి గ్రామం, ముదిగుబ్బ మండలం, అనంతపురం జిల్లా, ప్రస్తుతం యెర్రగుడిపాలెం, పులివెందుల టౌన్. 7) బండి ఓబుల్ రెడ్డి, తండ్రి: నారాయణ రెడ్డి, వెల్పుల గ్రామం, వేముల మండలం, సీజ్ చేసినటువంటి వాహనాలు ప్రాపర్టీ వివరాలు ఒక బొలెరో వాహనం, విలువ సుమారు రూ. 6,00,000/- ఒక ఐచ్చర్ వాహనము విలువ సుమారు 10,00,000/- ఖాళీ అరటి కాయల బాక్సులు - 10

హర్యాన రాష్ట్రానికి చెందిన 750 ఎమ్మెల్ పరిమాణము గల 390 బాటిళ్ళను మరియు 180 ఎం ఎల్ గల 575 బాటిళ్ళు స్వాధీనపరచుకొని నిందితులపై కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## గిరిజనుల గుడిసెలను తొలగిస్తే ఊరుకోం : టీఎల్ వెంకటేష్

**కేవీపల్లి మేజర్ న్యూస్:** మఠంపల్లి గ్రామపంచాయతీ కలికిరివాండ్లపల్లిలో గిరిజనుల గుడిసెలను అక్రమంగా అధికారులు తొలగించాలని చూస్తే ఊరుకునేది లేదు.ప్రైవేటు వ్యక్తుల భూములయితే తహసిల్దార్ చే ఆధారాలు చూపించి గుడిసెలు పీకేయొచ్చు మాకు ఎటువంటి అభ్యంతరము లేదుఇల్లు లేని నిరుపేదలకు ఇల్లులు ఇవ్వాలని మేము డిమాండ్ చేస్తున్నాం తహసిల్దార్ అనుమతి లేకుండా పోలీసులు అత్యుత్సాహంప్రదర్శిస్తే మేము సిపిఐ న్యాయ పోరాటం చేస్తాం గిరిజనులకు అండగా ఉంటాం టిఎల్ వెంకటేష్ సిపిఐ పీలేరు నియోజకవర్గ కార్యదర్శి శనివారం విలేకరులకు తెలిపారు

## ఓటరు జాబితాలో అభ్యంతరాలుంటే తెలియజేయండి



**పులివెందుల మేజర్ న్యూస్:** పులివెందుల పట్టణ పరిధిలోని జెండా మాను వీధిలో నూట పది బూత్ నెంబర్ కన్వీనర్ మరియు కౌన్సిలర్ ఖాదర్ ఆధ్వర్యంలో ఓటర్ల లిస్టుల పరిశీలన నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా శనివారం వార్డులోని ప్రతి ఇంటికి వెళ్లి ఓటర్ల లిస్టును పరిశీలించి ఏమైనా అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలని మరియు స్థానికంగా లేనివారు మరియు బయటివారు అయినా ఓటర్ల లిస్టులో నమోదు అయి ఉంటే వాటి వివరాలను తెలియజేయాలని, ఓటర్ల లిస్టులో ఉంటూ మృతి చెందిన వారు ఎవరైనా ఉంటే వారి వివరాలు తెలియజేసి ఓటర్ల లిస్టు నుండి తొలగించుకోవాలని తెలియజేస్తూ రానున్న సార్వత్రిక ఎన్నికలలో ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును సద్వినియోగపరుచుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఫారుక్, నూర్, మా భాష ,ఉమర్ ఫారుక్, తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మి నరసింహ స్వామిని దర్శించుకున్న పంతగాని



**రైల్వే కోడూరు మేజర్ న్యూస్:** రైల్వే కోడూరు నియోజకవర్గానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు రాష్ట్ర సాంస్కృతిక విభాగం అధ్యక్షులు పంతగాని నరసింహ ప్రసాద్, శ్రీ పెనుశీల లక్ష్మి నరసింహా స్వామివారిని శనివారం దర్శించుకున్నారు.ఈ శుభతరుణంలో ఐదు మండలాలకు సంబంధించిన తెలుగు దేశంపార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకున్నట్లు ఆయన తెలియజేశారు.ఈ సందర్భంగా తెలుగు దేశం పార్టీ యువ నాయకులు బొక్కసం సునీల్, సూర్య ప్రకాష్ నాయుడు, కస్తూరి దినేష్ నాయుడు, దళిత నాయకులు కూని చంద్రయ్య, బీసీ నాయకులు అమర్, హరి, తెలుగు దేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రసన్న వెంకటేశ్వర ఆలయంలో వైభవంగా ధ్వజారోహణం



**తంబళ్లపల్లె, మేజర్ న్యూస్:** తంబళ్లపల్లె మండలం కోసువారిపల్లిలో వెలసిన శ్రీ ప్రసన్న వెంకటేశ్వర ఆలయంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాలలో భాగంగా శనివారం ధ్వజారోహణ కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. ఉదయం ఆలయంలో స్వామివారికి టిటిడి ఏఈఓ గోపీనాథ్, ఆలయ ఇన్స్పెక్టర్ దుశ్యాంత్ కుమార్ సారథ్యంలో టిటిడి ప్రధాన అర్చకులు కృష్ణ ప్రసాద్ భట్టార్, ఆలయ అర్చకులు రమేష్‌బాబు ప్రత్యేకపూజలతోపాటు అర్చనలు, అభిషేకాలు, ధూప దీప నైవేద్యాలు సమర్పించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో ధ్వజారోహణ కార్యక్రమాన్ని ఆగమ శాస్త్రోక్తకంగా మంత్రోచ్చారణల మధ్య మంగళ వాయిద్యాలతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని వందలాది మంది భక్తులు తరలివచ్చి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి చూసి తరించారు.

## లబ్ధిదారులకు జగనన్న లేఔట్ల రిజిస్ట్రేషన్

**తంబళ్లపల్లె, మేజర్ న్యూస్:** తంబళ్లపల్లె మండలంలోని నిరుపేదలకు జగనన్న లేఔట్లలో నిర్మించిన జగనన్న పక్క ఇండ్లకు రిజిస్ట్రేషన్లు ముమ్మారంగా జరుగుతున్నాయి. మండలంలోని తంబళ్లపల్లె, పరుసతోపు, గుండ్లపల్లి సచివాలయాలలో జగనన్న ఇండ్ల రిజిస్ట్రేషన్ కోసం లబ్ధిదారులు క్యూ కట్టారు. ఇన్చార్జ్ ఎంపీడీవో ఆనంద్ కుమార్ ఆదేశాల మేరకు వీఆర్వోలు రమణ, శ్రీరాములు, కార్యదర్శ నరసింహులు లబ్ధిదారులను రప్పించి దగ్గరుండి రిజిస్ట్రేషన్ లు చేయించారు. జీవనోపాధి కోసం బెంగళూరు, ఇతర ప్రాంతాలకు వలసలు వెళ్లిన లబ్ధిదారులను



ఫోన్లు చేసి పిలిపించి రిజిస్ట్రేషన్ చేయడానికి కృషి చేస్తున్నారు. ఇంచార్జ్ ఎంపీడీవో ఆనంద్ కుమార్ మాట్లాడుతూ రిజిస్ట్రేషన్ కార్యక్రమం ముమ్మరంగా జరుగుతోందని 100% రిజిస్ట్రేషన్లు చేయడానికి సంబంధిత సచివాలయ కార్యదర్శులు, వీఆర్వోలు, సిబ్బందిని అప్రమత్తం చేసినట్లు తెలిపారు.

## మరోసారి అవకాశం ఇస్తే మరింత అభివృద్ధి చేస్తా : ఎమ్మెల్యే రాచమల్లు

**ప్రొద్దుటూరు మేజర్ న్యూస్:** రాష్ట్రంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టి రాష్ట్ర ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఐదేళ్ల పాలనలో ఎంతో అభివృద్ధి సాధించామని ప్రజలు మరోసారి అవకాశం ఇస్తే మరింత అభివృద్ధి చేసి చూపిస్తామని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. శనివారం మున్సిపల్ పరిధిలోని 24వ వార్డులో 50 లక్షల అంచనా వ్యయంతో సీసీ రోడ్డు కాలువల నిర్మాణం పనులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టిన నాటి నుండి ఇప్పటివరకు ప్రొద్దుటూరు నియోజకవర్గంలో ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు కల్పించడంలో సఫలీకృతం అయ్యామని తెలిపారు. పట్టణ పరిధిలో ప్రతి వార్డులో సిసి రోడ్లు కాలువల నిర్మాణం ప్రతిరోజు త్రాగునీరు తదితర సౌకర్యాలు కల్పించామన్నారు అలాగే రాష్ట్ర ప్రభుత్వం ద్వారా అమలవుతున్న అనేక సంక్షేమ పథకాల ద్వారా నేరుగా లబ్ధి చేకూర్చామన్నారు. నియోజకవర్గంలో ప్రతి పేద కుటుంబానికి కనీసం నాలుగు పథకాల లబ్ధి చేకూరిందన్నారు. అలాగే డ్వాక్రా అక్క చెల్లెమ్మలకు రుణమాఫీ 45 ఏళ్ల మహిళలకు ఆర్థిక చేయూత అందిస్తూ 18750 సంవత్సరం వారి ఖాతాలలో చేశామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ద్వారా సుమారు 600 కోట్ల నిధులతో అభివృద్ధి కార్యక్రమాలు వేగవంతం చేశామన్నారు. కానీ



ప్రతిపక్ష నాయకులు ఎలాంటి అభివృద్ధి జరగలేదు అనడంలో అర్థం లేదన్నారు. అభివృద్ధి అంటే ఏమిటో ప్రతిపక్ష నాయకులు స్పష్టం చేయాలన్నారు. ప్రజా సంక్షేమం అభివృద్ధి రాష్ట్రంలో ఏ మేరకు జరిగిందో ప్రజలకు తెలుసు అన్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి మరోసారి ప్రజలు అవకాశం ఇస్తే రాష్ట్రంలో కానీ ప్రొద్దుటూరు నియోజకవర్గంలో కానీ మరింత అభివృద్ధి చేసి చూపిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ భీమునిపల్లి లక్ష్మీదేవి నాగరాజు,కౌన్సిలర్లు షేక్ కమల్ భాష,వరికూటి ఓబులరెడ్డి, భూమిరెడ్డి వంశీధర్ రెడ్డి పాతకోట వంశీధర్ రెడ్డి, పిట్టా బాలాజీ, జిలాని సత్యం, కో ఆప్షన్ సభ్యులు మల్లికార్జున యాదవ్ వైసీపీ నాయకులు ఇదాయత్ తదితరులు పాల్గొన్నారు.

## కడప ఉక్కు కోసం భూపేష్ రెడ్డి పాదయాత్ర

**జమ్మలమడుగు మేజర్ న్యూస్:** కడప ఉక్కుకోసం టిడిపి అభ్యర్థి భూపేష్ రెడ్డి పాదయాత్ర నిర్వహించారు ఆ పాదయాత్రలో మేము సైతం అంటున్న జనసేన నాయకులు వేలాది మందితో నడిచి పాదయాత్రను ఘనంగా నిర్వహించారు. కడప ఉక్కు మన హక్కు పాదయాత్రకు జమ్మలమడుగు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి భూపేష్ రెడ్డి, మరియు జనసేన పార్టీ నియోజకవర్గ కార్యదర్శి నల్లంశెట్టి నాగార్జున ఆధ్వర్యంలో టిడిపి, జనసేన పార్టీ శ్రేణులు భారీగా తరలివచ్చారు శనివారం ఉదయం ఏడు గంటలకు నారాపుర వెంకటేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి పాదయాత్ర ప్రారంభించారు పాదయాత్రకు జనం అడుగడుగునా నిరాజనాలు తెలుపుతూ ఆయన వెంట నడిచారు. ఆంజనేయ స్వామి టెంపుల్ మార్కెట్ వీధి మీదుగా పాత బస్టాండ్ చేరుకుని అక్కడినుండి నేతాజీ నగర్ మీదుగా కన్నెల్లూరు గ్రామం చేరుకుని అక్కడ అల్పాహారం చేసిన అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కడప ఉక్కు మన హక్కు అని రాయలసీమ జిల్లాలు వెనుకబడిన ప్రాంతనికి చెందిన జిల్లాలుగా ఉన్నాయని అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిపక్షంలో ఉన్న బిజెపి కలిసి స్టేట్ రియలైజేషన్ పద్ధతి ద్వారా కడపకు ఉక్కు పరిశ్రమ కావాలని అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి కాలంలో బ్రాహ్మణి స్టీల్ ప్లాంట్ కు శంకుస్థాపన చేశారని కానీ ఆయన మరణాంతం ఆ ఫ్యాక్టరీ నిలిచిపోవడం జరిగిందన్నారు ప్రతిపక్షంలో ఉన్న జగన్మోహన్ రెడ్డి ఎన్నికల ముందు ఇలాంటి శంకుస్థాపనకు చేసి ప్రజలను మభ్య పెట్టడమే తప్ప చేసేది ఏమీ లేదని వెంగంగా మాట్లాడిన వ్యక్తి ఇప్పుడు వైసీపీ ప్రభుత్వం ఏర్పడగానే స్టీల్ ప్లాంట్ శంకుస్థాపన చేసి ఇప్పటికి నాలుగు సంవత్సరాల ఏడు నెలలు అవుతున్న ఎలాంటి పురోగతి లేదని దీనికి ఆయన ఏమి సమాధానం చెప్తారు అని నిలదీశారు. రెండు సంవత్సరాలలో స్టీల్ ప్లాంట్ పూర్తి చేసి పదివేల మందికి పరోక్షంగాను మరో పదివేల మందికి ప్రత్యక్షంగానూ ఉద్యోగ అవకాశాలు కల్పిస్తానని చెప్పిన జగన్ మోహన్ రెడ్డి మాటలు ఇప్పుడు ఏమయి అని



నిలదీశారు. ప్రభుత్వం ఇంకా మూడు నెలలు ఉంటుంది ఈ మూడు నెలల కాలంలో నైనా స్టీల్ ప్లాంట్ నిర్మాణం కోసం భూములు కోల్పోయిన బాధిత కుటుంబాలకు వారికి రావాల్సిన బకాయిలన్న ప్రభుత్వం నుండి ఇప్పించాలని కోరారు. టిడిపి పార్టీ అధికారంలోకి రాగానే స్టీల్ ప్లాంట్ పై మా నాయకుడు చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లి స్టీల్ ప్లాంట్ నిర్మించేందుకు నా సహాయ శక్తులు కృషి చేస్తానని మీ అందరి చల్లని దీవెన వలన చంద్రబాబు నాయుడు మళ్లీ ముఖ్యమంత్రి గా నన్ను జమ్మలమడుగు ఎమ్మెల్యేగా గెలిపించాలని రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ప్రతి కార్యకర్త సైనికుడు వలె పనిచేసి విజయానికి బాసటగా నిలవాలని కోరారు. నాతో నడిచి నాకు సహకరించిన ప్రతి కార్యకర్తలు నాయకుని పార్టీ ఎప్పటికీ మర్చిపోదని వారి సేవకు ఫలితం ఖచ్చితంగా ఉంటుందని తెలిపారు ఈకార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీలు దేవగుడి బ్రదర్స్ మరియు రాష్ట్ర కార్యదర్శి జంబాపురం రమణారెడ్డి పట్టణ అధ్యక్షుడు దేవగుడి నాగేశ్వర్ రెడ్డి ,కన్నెలూరు తెలుగు యువత అధ్యక్షుడు నవనీశ్వర్ రెడ్డి, పొన్నతోట శ్రీనివాసులు, మల్లికార్జున,జక్కల గురు సాయి, దన్నవాడ కొండయ్య యాదవ్, అడ్వకేట్ సూర్య పెద్దిరాజు, కేకే ఖదీర్ ఈ పాదయాత్రలో నియోజకవర్గంలోని టిడిపి నాయకులు కార్యకర్తలు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## ప్రొద్దుటూరు అభివృద్ధి తెలుగుదేశం పార్టీతోనే సాధ్యం

**ప్రొద్దుటూరు మేజర్ న్యూస్:** పట్టణంలో గత పది సంవత్సరాలలో అభివృద్ధి ఏమాత్రం ముందుకు సాగలేదు. ఏ ఏరియాలో చూసిన దుర్గంధం, దోమలు, పాడైపోయిన రోడ్లు, పనిచేయని వీధిలైట్లు ఇలా సమస్యల వలయంగా మారి, ఈ ఎమ్మెల్యే పాలనలో మన ప్రొద్దుటూరు నియోజకవర్గం అభివృద్ధికి దూరమైంది. వచ్చే ఎన్నికల్లో టిడిపి ప్రొద్దుటూరు ఇంచార్జ్ జి వి ప్రవీణ్ కుమార్ రెడ్డి కి ఓటు వేసి ఒక్క అవకాశం ఇస్తే అభివృద్ధి అంటే ఏంటో చేసి చూపిస్తారని వారి సతీమణి మౌనిక రెడ్డి, సోదరి హరిత రెడ్డి ఇంటింటి ప్రచారంలో ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అలాగే రాష్ట్రంలో బాబు పాలన రావాల్సిన అవసరాన్ని ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో 3 వార్డ్ సుబ్రహ్మణ్యం, రాజా 35 , హెూటల్ మధు,వార్డ్ సబ్బు, 37 పొట్టి పాటి గంగాధర్,,మాజీ కౌన్సిలర్ భాగ్యమ్మ, రాష్ట్ర బిసి సెల్ కార్యదర్శి తాటి శ్రీనివాస్ యాదవ్, కడప పార్లమెంట్ అధికార ప్రతినిధి ఆవుల దస్తగిరయ్య, పట్టణ బీసీ సెల్ అధ్యక్షులు తమ్మిశెట్టి సురేంద్ర ,భగసింగ్ కాలనీ పట్నం మాబాష, గోపవరం గగ్గుటూరి గౌస్ మొహిద్దీన్ , ఆరో వార్డు మైనారిటీ కమాల్ భాష టిడిపి నాయకులు కార్యకర్తలు నందమూరి అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



# అధికార, ప్రతిపక్ష పార్టీల్లోవున్న ముస్లిం నాయకులకు అగ్ని పరీక్ష!

## - డిసిసి మైనార్టీ అధ్యక్షులు

**రాయచోటి,మేజర్ న్యూస్:** రాష్ట్రంలోని అధికార, ప్రతిపక్ష పార్టీలలోని ముస్లిం మైనారిటీ నాయకులకు,ఇరు పార్టీలంటే పడీ చచ్చే ముస్లిం కార్యకర్తలకు ఇది మహా అగ్నిపరీక్ష అని డిసిసి మైనార్టీ అధ్యక్షులు అన్నారు. జగన్, బాబు, పవన్‌లకు ముస్లిం మైనారిటీల పై నిజమైన ప్రేమ ఉంటే!రెండు పార్టీలు వెంటనే బహిరంగంగా బీజేపీ ప్రవేశ పెట్టే ముస్లిం వ్యతిరేక నల్ల చట్టాలకు మద్దతు ఇవ్వమని మీడియా ముందుచెప్పి,తమ మ్యానిఫెస్టోలో పొందుపరచి నిజాయితీ నిరూపించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ వెంటనే రెండు పార్టీలు వదిలి బయటకు రండి! లేదా సిగ్గు వదలి దేశం ఏమయినా, ముస్లిం,దళితులు, బహుజనులు ఏమైన అని అక్కడే ఉండి పొండి! మీఖర్మ. ఎవరూ మార్చలేరని ఆయన అన్నారు. ఎందుకంటే రెండు పార్టీలు మన ఓట్లతో అధికారంలో వచ్చి ఆ బలాన్ని బీజేపీ కి అనుకూలంగాసహకరిస్తున్నారు.ఇది తెలిసి కూడా మౌనంగా బానిస కుక్కల్లా బ్రతకదలిచితే మనల్ని ఎవరూ కాపాడలేని ముస్లింమైనార్టీలుతెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనాఉందన్నారు. రాష్ట్రంలో,దేశంలో కులమతాలకు అతీతంగా, అన్ని సామాజిక వర్గాలకు న్యాయం చేయగలిగే శక్తి సామర్థ్యాలు ఉన్న నాయకులు ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీలోనే ఉన్నారన్నారు. ఈ సత్యాన్ని ముస్లిం మైనార్టీలు తెలుసుకోలేకపోతున్నారు. ప్రతి ఒక్కరు తెలుసుకోవలసిన అవసరం ఉంది. కాంగ్రెస్ పార్టీని ఈ సార్వత్రిక ఎన్నికల్లో ప్రోత్సహించాల్సిన అవసరం కూడా ఎంతైనా ఉంది అని ఆయన చెప్పారు.2019లో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రవేశపెట్టిన నల్లచట్టం సిఏఏకు 311 మంది సభ్యులు అనుకూలంగా ఓటు వేస్తే అందులోవున్నటువంటి మనరాష్ట్రంలోని వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ నుండి 22 మంది ఎంపిలు ప్రతిపక్ష టిడిపిలో వున్న ఒకరు రాఘురామక్రిష్ణమరాజును దాన్ని బహిష్కరించి బయటికి వెళ్ళగా ఉన్న ఇద్దరూ గల్లా జయదేవ్, రామ్మోహన్ నాయుడు ఇద్దరూ (టిడిపి) ముస్లింలకు వ్యతిరేకంగా నల్లచట్టం సిఏఏకు మద్దతు పలికారు. దానికి తోడు ట్రిబుల్ తలాక్ విషయంలో అదేవిధంగా ముస్లింలకు వ్యతిరేకమైన నల్లచట్టాలను కేంద్రం ప్రవేశపెట్టిన ప్రతిసారి రాష్ట్రంలోని అధికార, ప్రతిపక్షపార్టీలు వత్తాసుపలికారు, మద్దతు ఇచ్చారు. అటువైపు కేంద్రంలోని ముస్లింల ఊచకోతకు బీజేపికి వంతపాడుతూ రాష్ట్రంలో ముస్లింలపట్ల సవతి తల్లిప్రేమ కురిపిస్తూ మేము మైనార్టీల పక్షపాతమని చూపిస్తున్నారు. ఇది తెలిసికూడా ఇరుపార్టీలోని ముస్లిం నాయకులు కళ్లున్నకబోదుల్లా... గొర్రెల్లా వారివెంట పోతున్నారనిచెప్పి అవగాహనా రాహిత్యంతో వారివెంటే వెళ్తున్నారని ఇటీవల మైనార్టీ వర్గాలో ఆందోళన కలిగిస్తుంది. అదేవిధంగా మొన్నటికి మొన్న కేంద్రం ప్రభుత్వం బిజేపి ఎంపిలు ప్రతిపాదించిన చర్చకు ఒక ప్రవేట్ బిల్లుకు రాష్ట్రంలో అధికారంలోవున్న వైసిపి ఎంపిలు, ప్రతిపక్ష పార్టీ టిడిపి ఎంపిలు మద్దతు తెలపడం చాలా బాధాకరం. ఈ విషయాలు వాస్తవాలు తెలిసికూడా ముస్లిం మైనార్టీ నాయకులు తమ స్వలాభంకోసం పూర్తి సమాజాన్ని ఊచకోతకు గురిచేస్తున్నారని మైనార్టీలు ఆందోళనకు గురవుతున్నారు. రాబోయో కాలంలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో కేంద్రప్రభుత్వం దళితులు, మైనార్టీలు, బహుజనులకు వ్యతిరేకంగా వివక్ష చూపుతున్న బీజేపికి వ్యతిరేకంగా రాష్ట్రంలో ఏపార్టీ అయితే ప్రజపక్షానా నిలబడుతుందో ఆపార్టీకి మద్దతు ఇవ్వాలని పిలుపునిస్తున్నారు. అటువంటి పార్టీ రాష్ట్రంలో కేవలం దేశంలో కాంగ్రెస్‌పార్టీ మాత్రమేనని ఈసందర్భంగా తెలిపారు.

# యాత్ర టు సినిమా సందడిలో వైయస్ కుటుంబీకులు



**పులివెందుల మేజర్ న్యూస్ :** ఇటీవల విడుదల అయినటువంటి యాత్ర టు సినిమాకు సంబంధించి పులివెందులలోని యాత్ర టు ప్రదర్శింపబడుతున్న మారుతి థియేటర్లో సినిమాను వయసు కుటుంబీకులు తిలకించడం జరిగింది. దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి మరియు జగన్ మోహన్ రెడ్డి ల రాజకీయ నేపథ్యాన్ని తెలియజేస్తూ యాత్ర వన్ సినిమాకు సీక్వల్ గా యాత్ర టూ మహి వి రాఘవ దర్శకత్వంలో రూపొందించి ఇటీవల విడుదలై విశేష ప్రేక్షకాదరణతో విజయవంతంగా ప్రదర్శింపబడుతుండగా పులివెందులలోని మారుతి థియేటర్లో వైయస్ కుటుంబీకులైనటువంటి వైయస్ ప్రకాష్ రెడ్డి వైయస్ ప్రతాపరెడ్డి వైయస్ మనోహర్ రెడ్డి జనార్దన్ రెడ్డి మరియు వారి కుటుంబ సభ్యులు సినిమాను వీక్షించి సంతోషం వ్యక్తం చేస్తూ, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైయస్ రాజశేఖర్ రెడ్డి మనస్తత్వాన్ని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి దృఢ సంకల్పాన్ని ప్రజలకు తెలియజేయడంలో సినిమా యూనిట్ విజయవంతం సాధించి ప్రేక్షకాదరులతో ప్రజలలోకి దూసుకెల్లడం సంతోషించదగ్గ విషయమని ఈ సందర్భంగా చిత్ర యూనిట్ కి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సర్వోత్తమ్ రెడ్డి, మంజుల, వైకాపా నాయకులు యశ్వంత్ , అభి, తదితరులు పాల్గొన్నారు

# క్విస్ ఫెస్ట్ -2024లో మిట్స్ విద్యార్ధుల ప్రతిభ

## - మొదటి బహుమతి కైవసం

**కురబలకోట,మేజర్ న్యూస్ :** మండలంలోని మదనపల్లి ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (మిట్స్ కళాశాల) నందు చదువుతున్న విద్యార్థులు ఆంధ్రప్రదేశ్ ఇంట్రా స్టేట్ లెవెల్ స్టూడెంట్స్ మీట్ ను ఒంగోలులోని క్విస్ ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహించిన క్విస్ ఫెస్ట్ -2024లో కళాశాలలో బి.టెక్ కంప్యూటర్ సైన్స్ అండ్ టెక్నాలజీ విభాగంలో రెండవ సంవత్సరము చదువుతున్న ఎస్.బణుహీర్,అనికేత్ అరుణ్ సస్మాల్,పి.అన్వార్ అలీ ఖాన్లకు ప్రాజెక్ట్ ఎక్స్ పోలో మొదటి బహుమతి పొందినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్ అన్నారు.ఆంధ్రప్రదేశ్ స్టేట్ కౌన్సిల్ అఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ చైర్మన్ ప్రొఫెసర్ హేమచంద్ర రెడ్డి చేతుల మీదుగా ఈ బహుమతి పొందినట్లు,ప్రశంసా పత్రము షీల్డ్ ను అందుకున్నట్లు ఆయన అన్నారు.ఈ పోటీలలోగెలుపొందిన విద్యార్థులను కరెస్పాండెట్ డాక్టర్.ఎన్.విజయ భాస్కర్ చౌదరి,ఎగ్జిక్యూటివ్‌డైరెక్టర్‌కీర్తి నాదెళ్ల,ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్, విభాగాధిపతి డాక్టర్ శ్రీదేవి తదితరులు అభినందనలు తెలియజేశారు.



# వైకాపాకు వీరవిధేయురాలు ఏపీఎండిసి చైర్ పర్సన్ షమీమ్ అస్లాం

## - కొనియాడిన వైఎస్సార్సీపి సమన్వయ కర్త నిస్సార్ అహ్మద్



**మదనపల్లె,మేజర్ న్యూస్ :** రెండవసారి ఏపీఎండిసి కార్పొరేషన్ చైర్ పర్సన్ గా బాధ్యతలు చేపట్టిన షమీమ్ అస్లాం వీర విధేయురాలని మదనపల్లె వైయస్సార్సీపి సమన్వయ కర్త నిస్సార్ అహ్మద్ కితాబునిచ్చారు.రెండవసారి ఏపీఎండిసీ చైర్ పర్సన్ గా బాధ్యతలు చేపట్టిన అనంతరం శనివారం ఆమె స్వగృహం నందు పార్టీ నాయకులతో కలసి ఘనంగా సన్మానించడం జరిగింది.ఈ సందర్భంగా దుశ్యాలువ,పూలమాల,పుష్ప గుచ్ఛంతో సన్మానించి పార్టీ కోసం ఆమె అందిస్తున్న సేవలను కొనియాడారు.ఆమె పార్టీ కోసం చేస్తున్న సేవలను గౌరవిస్తూ రెండవ పర్యాయం తిరిగి కార్పొరేషన్ చైర్ పర్సనుగా కొనసాగిస్తూ అధిష్టానం గౌరవించడం జరిగిందని నిస్సార్ అహ్మద్ అన్నారు.పార్టీలో సీనియర్ నాయకులుగా ఆమెతో కలసి ప్రయాణం చేయడం సంతోషంగా ఉందని పేర్కొన్నారు.ముస్లిం మైనార్టీలను గౌరవిస్తూ రాష్ట్ర ముఖ్య మంత్రి సముచిత స్థానం కల్పిస్తున్నారనడానికి తమకు వచ్చిన అవకాశాలే నిదర్శనమని చెప్పారు.ఏపీఎండిసి కార్పొరేషన్ చైర్ పర్సన్ షమీమ్ అస్లాం మాట్లాడుతూ త్వరలో రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఎంపిగా పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి,ఎమ్మెల్యేగా నిస్సార్ అహ్మద్ ను గెలిపించి జగనన్నను ముఖ్యమంత్రిని చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.పార్టీలో మహిళలకు పెద్దపీట వేస్తూ తండ్రికి మించిన తనయుడుగా అన్నివర్గాలు అభివృద్ధికి కృషి చేస్తున్నారని పేర్కొన్నారు.ముస్లింలను అభివృద్ధి చేయడానికి జగనన్న ఎన్నో విధాలుగా అండగా నిలిచారన్నారు.కావున వచ్చే ఎన్నికల్లో వైఎస్ఆర్సిపిని గెలిపించుకోనే బాధ్యత పార్టీ శ్రేణుల భుజస్కందాలపై ఉందని పిలుపు నిచ్చారు.మున్సిపల్ చైర్ పర్సన్ వి.మనూజా రెడ్డి,వైస్ ఛైర్మన్ జింకా వెంకటా చలపతి, కౌన్సిలర్లు పాల చంద్రశేఖర్,బొమ్మాడిరామకృష్ణారెడ్డి,ఎస్.వి.రమణ, కొం డుపల్లిప్రసాద్‌బాబు, రామిశెట్టిశివయ్య,ఈశ్వర్‌నాయక్,ఎం.వి.రమణ,రాజేష్, రేణుకమ్మ, సుగుణ ఆంజనేయులు,ముబీనాసలీం,సాయిశేఖర్‌రెడ్డి,నరేంద్ర(నర్రీ బాబాయ్), నాయకులుక్రిస్టోఫర్,వినూతాభాయినాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# స్టీల్ ప్లాంట్ ఎప్పుడు పూర్తి చేస్తావు జగన్ రెడ్డి : టిడిపి ఇన్చార్జి భూపేష్ రెడ్డి



పాదయాత్ర గురించి మాట్లాడుతున్న భూపేష్‌రెడ్డి

**జమ్మలమడుగు మేజర్‌న్యూస్ :** కడప జిల్లా వాసుల చిరకాల స్వప్నం కడప స్టీల్ ప్లాంట్ నిర్మాణం త్వరగా పూర్తి చేయాలని అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ జమ్మలమడుగు తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి భూపేష్ రెడ్డి పాదయాత్ర చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు నారా చంద్రబాబునాయుడు మైలవరం మండలం కంబాల దీన్నే గ్రామం దగ్గర స్టీల్ ప్లాంట్ కోసం శంకుస్థాపన చేశారు. 2019 సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా అప్పటి ప్రతిపక్ష నాయకుడు జగన్ రెడ్డి మాట్లాడుతూ అధికారకంలోకి వచ్చిన మూడు నెలల్లోనే శంకుస్థాపన చేస్తే దానిని చిత్తశుద్ధి అంటారని ఎన్నికలకు ఆరు నెలల ముందు శంకుస్థాపన చేస్తే దాన్ని మోసగించడం ఉండాలని ప్రచారం చేసి తన అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోనే శంకుస్థాపన చేసి మూడు సంవత్సరాలల్లో సెల్ పాయింట్ నిర్మాణం పూర్తి చేస్తామన్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత రెండుసార్లు శంకుస్థాపన చేశారే గాని ఆ పనులు మొదలుపెట్టలేదు. దీనిని బట్టి ఆయన చిత్తశుద్ధి ఏంటి అనేది నియోజకవర్గం ప్రజలు కూడా గమనిస్తున్నారని వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు తెలుగుదేశం పార్టీ సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించేందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు వైసీపీ ప్రభుత్వంలో చేస్తున్న మోసాలను ప్రజలు గమనిస్తున్నారని అన్నారు నియోజకవర్గంలో ఎక్కడ అభివృద్ధి జరగలేదని రోడ్లు డ్రైనేజీలు వాటిపై వివరంగా విమర్శించారు.ఈ కార్యక్రమంలో ఎక్స్ ఎమ్మెల్సీ దేవగుడి నారాయణరెడ్డి ఎక్స్ ఎమ్మెల్సీ శివనాద్‌రెడ్డియువనాయకులురితేష్‌రెడ్డి, రామాంజనేయులు రెడ్డి, దేవగుడి యూత్,రాష్ట్ర కార్య దర్శి రమణారెడ్డి, సీఎం. సురేష్ నాయుడు, ఎక్స్ జెడ్పిటిసి జయసింహారెడ్డి, కాటి రెడ్డి,రాష్ట్ర కార్య వర్గ, జిల్లా కార్యవర్గ, ఆరు మండలాల అధ్యక్షులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, దేవగుడి కుటుంబ అభిమానులు పాల్గొన్నారు.



గ్రామాల్లో పూలతో స్వాగతం పలుకుతున్న భూమేష్ రెడ్డికి ప్రజలు

# తంబళ్లపల్లె కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిత్వానికి దరఖాస్తు

## - కాంగ్రెస్ జిల్లా ఓబిసి అధ్యక్షులు జాన్ మార్క్ (చల్లా నాని)

**కురబలకోట,మేజర్‌న్యూస్ :** బిసిలు అధికంగా ఉన్న తంబళ్లపల్లె నియోజకవర్గం నుండి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా తనకు అవకాశం కల్పించాలని కాంగ్రెస్ పార్టీ అన్నమయ్య జిల్లా ఓబిసి అధ్యక్షులు జాన్ మార్క్ (చల్లా నాని) పేర్కొన్నారు.తంబళ్లపల్లె అసెంబ్లీ నియోజకవర్గ నుండి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా తన అభ్యర్థిత్వాన్ని పరిశీలించాలని కాంగ్రెస్ పార్టీ అన్నమయ్య జిల్లా ఓబిసి అధ్యక్షులు జాన్ మార్క్ (చల్లా నాని) శనివారం విజయవాడలోనే ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఆంధ్ర రత్న భవన్ నందు కాంగ్రెస్ పార్టీ హైకమాండ్ ఆదేశాల మేరకు తన బయోడేటాను సమర్పించారు.ఈ సందర్భంగా చల్లా నాని మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ తరపున అసెంబ్లీ,పార్లమెంట్ అభ్యర్థులుగా పోటీ చేయదలచిన వారి నుండి బయోడేటా(అప్లికేషన్)అందజేయాలని సూచించడం జరిగిందని వివరించారు.ఇందుకు అనుగుణంగా తంబళ్లపల్లె అసెంబ్లీ నియోజకవర్గం నుండి తన అభ్యర్థిత్వాన్ని పరిశీలించాలని దరఖాస్తు సమర్పించడం జరిగిందన్నారు.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వ విధానాలతో ప్రజలు ఎదుర్కొంటున్నాం న్నారు.త్వరలో జరుగబోవు శాసనసభ,పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.





## చిరుధాన్యాలు మంచి ఆరోగ్యాన్ని ఇస్తాయి

**పులివెందుల మేజర్‌న్యూస్ :** చిరుధాన్యాలతో తయారు చేసినటువంటి ప్రతి పదార్థం మంచి ఆరోగ్యాన్ని ఇస్తుందని ప్రతి ఒక్కరూ చిరుధాన్యాల ఆహార పదార్థాలను ఉపయోగించే విధంగా ప్రతి ఒక్కరు ప్రయత్నించాలని మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్‌పేర్కొన్నారు. శని వారం పులివెందుల పట్టణ పరిధిలోని రాణి తోపు నందు ఏర్పాటు చేసిన చిరుధాన్యాల ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమాల్లో భాగంగా నూతనంగా ఏర్పాటు చేసినటువంటి చిరుధాన్యాల కేఫ్ ను వారు ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆధునిక సమాజంలో జింక్ ఫుడ్ ఆయిల్ ఫుడ్ విపరీతంగా ఉపయోగించడం వలన అనారోగ్యాలబారినపడి ఎంతోమంది ఇబ్బం దులు పడుతు న్నారని వాటికి ప్రత్యామ్నాయంగా మనం తినేటటువంటి ఆహార పదార్థాలలో చిరు ధాన్యాల శాతం ఎక్కువగా ఉంటే అవి మన ఆరోగ్యాన్ని సంరక్షిస్తాయనిప్రతి ఒక్కరూ చిరుధా న్యాల ఆహార పదార్థాలను ఉపయోగించడం వలన ఆరోగ్య వంతులుగా మెలగవచ్చునని సూచనలు సలహాలు అందించారు జె సి ఎస్ ఇంచార్జ్ పార్నపల్లి కిషోర్, వైకాపా నాయకులు ప్రశాంత్ పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆరాచకాలను ప్రజలకు వివరించెందుకే లోకేష్ శాంఖారావం

### టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి మన్నూర్ అక్బర్



**చెన్నూరు మేజర్ న్యూస్ :** ప్రభుత్వం మొండి వైఖరి,మంత్రుల ఆరాచకాలకు వ్యతిరేకంగా యువగళం తిరగని నియోజకవర్గాలల్లో టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బాబు శంఖారావం చేపడుతున్నాడని టీడీపీ కడప జిల్లా అధికార ప్రతినిధి మన్నూర్ అక్బర్ అన్నారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ నిరుద్యోగంతో యువత, ధరలు,పన్నులు పెర గడంతో రాష్ట్ర ప్రజలు ఇబ్బందులు పడుతున్నార న్నారు. 40 నుండి 50 రోజుల పాటు శాంఖారావం కార్యక్రమం జరుగుతుందని రోజుకు రెండు మూడు నియోజకవర్గంలో 120 నియోజకవర్గాల్లో పర్యటిస్తారన్నారు. వైసీపీ దౌర్జన్యాలు ప్రజలకు అర్థం అయ్యే విదంగా తన పోరాటం ఉంటుంద న్నారు. భవి ష్యత్తు గ్యారెంటీ సూపర్ సిక్స్ పథకాలు వివ రిస్తూ టీడీపీ కార్యకర్తల సమస్యలు విని తెలుసు కుంటా రన్నారు. ఈ వైసీపీ ప్రభుత్వంలో భాదితులుగా మారిన అన్ని వర్గాల ప్రజల భాదలను యువగళం పాదయాత్రలో 220 రోజులు 3123 కోలోమీటర్ల పాదయాత్రలో కలుసుకొని విన్నారని,మిగితా నియోజకవర్గంలోని ప్రజల సమస్యల తెలుసుకోని రాబోయ్యేరోజుల్లోపరిష్కరిస్తారని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో టీడీపీ పట్టణ అధ్యక్షులు ఆకుల చలపతి,మైనారిటీనాయకులుషేక్‌మంజూరు అహ మ్మద్, సుభాన్,గౌస్ పీర్ తదితరులు పాల్గొన్నారు.

## నాసేన కోసం నావంతు కమిటీ సభ్యురాలిగా దారం అనిత

### – శ్రీరామ రామాంజనేయులు ఆధ్వర్యంలో ఘనసన్మానం



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** నాసేన కోసం నావంతు కమిటీ సభ్యురాలిగా అన్నమయ్య జిల్లా,మదనపల్లి పట్టణానికి చెందిన దారం అనిత నియమితుల య్యారు. ఈ నేపథ్యంలో శనివారం పట్టణంలోని, బర్మా వీధిలో గల జనసేన పార్టీ కార్యాలయంలో సీనియర్ నాయకులు శ్రీరామ రామాంజనేయులు ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు ఆమెను ఘనంగా సన్మానించు కున్నారు. ఈ సందర్భంగా శ్రీరామ రామాంజనేయులు మాట్లాడుతూ నా సోదరి సమానురాలైన దారం అనితకి నా సేన కోసం నా వంతు సాయం రాష్ట్ర కమిటీలో చోటు కల్పించడం శుభపరిణామమన్నారు. జనసేన అధ్య క్షుడు పవన్ కళ్యాణ్,పిఎసి చైర్మన్ నాదెండ్లమనోహర్,జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి నాగబాబులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసుకుం టున్నామ న్నారు. భవి ష్యత్తులో ఆమె మరిన్ని ఉన్నత పద వులుఅలంకరించాలనిఆకాంక్షిం చారు. అనంతరం జనసేన పార్టీ మదనపల్లె పట్టణ అధ్యక్షుడు జగదీష్ బాబు నాయిని మాట్లాడుతూ నా సేన కోసంనావంతుసాయంఅనే రాష్ట్ర స్థాయి కమిటీలో నియమితమైన దారం అనితకి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలుపు కుంటు న్నామని,ఆమె ఇప్పటికే ఉమ్మడి చిత్తూరు జిల్లాల ప్రధాన కార్య దర్శిగా బాధ్యతలు సమర్థవంతంగా నిర్వహిస్తు న్నారన్నారు. ఈకార్యక్రమంలోసీనియర్ నాయకుడు దారం హరి ప్రసాద్,యువ నాయకులు శ్రీరామ హరిహరన్,పట్టణ అధ్యక్షుడు జగదీష్ బాబు నాయిని,జనసేన వీర మహిళలు మల్లికా,రూప, సుప్రజ,జనసేన నాయకులు కొణిదల శంకర్, తుపాకుల ధరణి,ఆకుల శంకర, అశ్వత్, వినయ్ కుమార్,రెడ్డి శేఖర్, గంగాధర్, బహుదూర్ యాసీన్,గణేష్, నవాజ్,హర్ష,సోను పాల్గొన్నారు.

## ఎంపీ,ఎమ్మెల్యే అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేయండి

### – వైసీపీ యువనాయకులు కత్తి మంజునాథ్‌కు మంత్రి పెద్దిరెడ్డి సూచన



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** త్వరలో జరుగబోవు ఎన్నికల్లో మదనపల్లె నియోజకవర్గం ఎమ్మెల్యేగా నిసార్ అహ్మద్,రాజంపేట ఎంపీగా పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి గెలుపునకు కృషిచేయాలని వైసీపీ యువ నాయకులు కత్తి మంజునాథ్ కి రాష్ట్ర విద్యుత్,అటవీ,గనులశాఖమంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి సూచించారు. పుంగ నూరు అబ్జర్వర్,మదనపల్లె మున్సిపాలిటీ వైస్ చైర్మన్ జింక వెంకట చలపతితో కలిసి రామాచార్లపల్లి వైసీపీ యువనా యకులు కత్తి మంజునాధ్ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని మర్యాద పూ ర్వకంగా కలిశారు. మదనపల్లె రూరల్ మండలం లో కత్తి మంజునాథ్ వైసిపిలో క్రియాశీలకంగా వ్యవహరిం చటం జరుగుతోందని జింక వెంకట చలపతి మంజునాథ్ సేవలను మంత్రికి వివరిం చారు. గత 25 సంవత్సరాలుగా కత్తి మంజునాధ్ ప్రజలకు సేవలు అందిస్తూ,వైసిపి బలోపేతానికి శక్తివంచన లేకుండా పని చేస్తున్నాడని కొని యాడారు. మంజునాథ్ సేవలను మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అభినందించారు. మీ సేవలకు తగిన గుర్తింపు వుంటుందని,రాబోయే ఎన్నికలలో సంగ్రామంలో ఎమ్మెల్యే,ఎంపి అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పనిచేయాలని మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మంజునాథ్ కు సూచించారు. అనంతరం మంజునాథ్ మాట్లాడుతూ మంత్రి సూచనలు సలహాలు మేరకు నడుచుకుని వైయస్సార్సీపి గెలుపునకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని స్పష్టం చేశారు.

## టిడిపి అభిమాని కుటుంబానికి ఆర్థిక సాయం

### – ఇటీవల టిడిపి అభిమాని రవి మృతి



**వేంపల్లె మేజర్ న్యూస్:** స్థానిక క్రిస్టియన్ కాలనీకి చెందిన టిడిపి అభిమాని బండి రవికుమార్ కుటుంబానికి ఆర్థిక సాయం అందించినట్లు ఆ పార్టీ మండల కన్వీనర్ రామమునిరెడ్డి అన్నారు. శనివారం టిడిపి నేతలతో కలిసి మృతి చెందిన బండి రవి సతీమణి సునీతకు రూ. లక్ష నగదును ఆయన అందజేశారు. ఈ సందర్భంగా రామ మునిరెడ్డి మాట్లాడుతూ పట్టణంలోని క్రిస్టియన్ కాలనీలో నివాసం ఉంటున్న బండి రవికుమార్ ఆటో డ్రైవర్ గా జీవనం సాగిస్తుండేవాడని, ఆర్థిక సమస్యల కారణంగా మృతి చెందారని.. టిడిపి ఇంఛార్జి మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి మృతదేహాన్ని సందర్శించిన సమ యంలో ఆ కుటుంబానికి అం డగా ఉంటామని భరోసానిచ్చార న్నారు. మృతునికిముగ్గురుచిన్నపిల్లలు ఉన్నారని, చలించిన ఇంఛార్జి బిటెక్ రవి పిల్లల పేరు మీద రూ. లక్ష ఫిక్సెడ్ డిపాజిట్ చేయాలని సూచిం చి నట్లు చెప్పారు. ఆమొత్తాన్నితనచేతులమీదుగాఆ కుటుం బానికిఅందించడంజరిగిందన్నారు. అంతేకాకుండా టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే మృతుని కుటుంబాన్ని ఆదుకు నేందుకు మరింత సహాయ సహకారాలు అంది స్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు మహ మ్మద్ షబ్బీర్, ఎన్ఎస్‌దర్బార్,ఎస్పిజయచంద్రారెడ్డి, తెలంగాణ వలి,వీరభద్ర, ఈశ్వరయ్య, మహమ్మద్, నాగ భూషణం,వేమాకుమార్,రెడ్డికిషోర్, నాగసుబ్బయ్య, మడకశ్రీను, దక్కారమేష్, జబివుల్లా, షరీఫ్, పిపి చెంద్రాయుడు,వెంకటయ్య పాల్గొన్నారు.

## జగన్ పని అయిపోయింది..కాంగ్రెస్ పునర్వైభవం ప్రారంభమైంది

### – డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి



**వేంపల్లె మేజర్‌న్యూస్:** రాష్ట్ర ముఖ్య మంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పని అయిపోయిందని.. వైకాపా మునిగిపోయే పడవ అని, కాంగ్రెస్ పార్టీకి పునర్వైభవం ప్రారంభమైందని మాజీ రాజ్యసభ సభ్యులు డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి అన్నారు. రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలు వైకాపా పట్ల తీవ్ర అసంతృప్తితో ఉన్నారని, రైతులు రగిలిపోతున్నారని, మహిళలు మండిపోతు న్నారని ఆరోపిం చారు. అలాగే ఉద్యోగులు,నిరుద్యోగులు, సర్పం చులు, కాం ట్రాక్టర్లు కసితో ఉన్నారన్నారు. రాష్ట్రం అప్పు, అవినీతి, అరాచక, మద్య, జూద, డ్రగ్స్, బుతుల ఆంధ్రప్రదేశ్ గా తయారైందన్నారు. జగన్ కు ఓటమి ఫోబియా పట్టుకుందని, జగన్ సభలు వెలవెల పోతున్నా యని తెలిపారు. కాంగ్రెస్ పార్టీకి పునర్వైభవం ప్రారంభమైందని, మొన్న కర్ణాటక,నిన్నతెలంగాణ,రేపుఆంధ్రప్రదేశ్‌లోకాంగ్రెస్‌అనిప్రజలు అంటున్నాం న్నారు. కాంగ్రెస్‌పార్టీలోకిస్వగృహప్రవేశం చేయవలసిందిగా వైకాపా శ్రేణులకు తులసిరెడ్డి పిలుపునిచ్చారు. రాహుల్ గాంధీని ప్రధాని చేయడమే వైఎస్ఆర్ ఆశయమని,ఆఆశయ సాధనకు అందరూ కలిసి కట్టుగా కృషి చేద్దామన్నారు.

## మాజీ జడ్పిటిసి కృష్ణారెడ్డికి పలువురు నివాళులు



**ములకలచెరువు, మేజర్‌న్యూస్ :** తంబళ్లపల్లి నియోజకవర్గం పెద్దతిప్ప సముద్రం మండలం బూర్లపల్లి దివంగత నేత మాజీ జెడ్పిటిసి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు బూర్ల పల్లి కృష్ణారెడ్డిదశదినకర్మలుసందర్భంగాతంబళ్లపల్లెనియోజకవర్గ టిడిపి నాయ కులు దాసరిపల్లి జయచంద్ర రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఏ వి లక్ష్మీదేవమ్మ, మాజీ ఎమ్మెల్యేజిశంకర్‌యాదవ్,మదనపల్లిజనసేననాయకులురాందాస్ చౌదరి, టిడిపిరాష్ట్రకార్యనిర్వాహకకార్యదర్శిపర్వీన్‌తాజ్,టీడీపీనాయకులు సీడ్‌మల్లి కార్జుననాయుడువారిస్వగృహంవద్దఅయనచిత్రపటానికిపూలమాలవేసి నివాళు లర్పించి శ్రద్ధాంజలి ఘటించారు. టిడిపి జనసేన నాయకులు పాల్గొన్నారు.

## ఎన్నికల ముందే జగన్‌కు విభజన హామీలు గుర్తొచ్చాయా

### – మాజీ ఎమ్మెల్యే వరదరాజులరెడ్డి

**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్:** ఎన్నికల ముందే జగన్ కు విభజన హామీలు గుర్తొచ్చాయా అనిమాజీ ఎమ్మెల్యే వరదరాజులరెడ్డి ప్రశ్నించారు. శనివారం స్థానిక నెహ్రూ రోడ్డు లోని ఆయన కార్యాలయంలో విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరముల 10 నెలల కాలంలో ఏనాడూ కూడా ప్రత్యేక హెూదా, పోలవరం, విశాఖ రైల్వే జోన్, తెలంగాణ నుండి రావాల్సిన బకాయిల గురించి, భోగాపురం పోర్ట్, కడప బెంగళూరు రైల్వే లైన్ తదితర అంశాలపై మాట్లాడలేదని, కేవలం ఆయన కేసుల మాఫీ కోసం, విచారణకు హాజరు మినహాయింపు కోసమే వెళ్లేవారని వివరించారు. ఇప్పుడు కేవలం ఎన్నికల నేపథ్యంలో ఇలా ప్రచారం చేసుకోవడం తగదన్నారు. సిఎం కేవలంటిడిపి జనసేన తో బిజెపి కలవకూడదనే సీఎం జగన్ డిల్లీ పర్యటనకు వెళ్లారని, గతంలో ఆయన కేసుల మాఫీ కోసం వెళ్లేవారని, జగన్ ఎన్ని జిమ్మిక్కులు చేసిన గెలిచే స్థితి లేనందున ఆయనతో బిజెపి కలవదని స్పష్టం చేశారు. ఆంధ్రప్రదేశ్‌లోరానున్నదితెలుగుదేశం,జనసేనప్రభుత్వమేనని వివరిం చారు. కార్యక్రమంలోమాజీకౌన్సిలర్లువెంకటకొండయ్య,వద్దిబాలుడు, ఎర్రన్న, అమీర్‌బాషా, శివాలయం మాజీ ఛైర్మన్ పల్లా శంకరనారాయణ పాల్గొన్నారు.



## దిగ్విజయంగా మెగా రక్తదాన శిబిరం



**సుండుపల్లి మేజర్ న్యూస్ :** సుండుపల్లి మండల కేంద్రం పవర్ జిమ్ నందు పుల్వామా దాడిలో వీరమరణం పొందిన జవాన్లను స్మరించుకుంటూ మెగా రక్తదాన శిభిరం జిమ్ నిర్వాకుడు పెనుబాల శేఖర్, సంఘసేవకులు సయ్యద్ అహ్మద్ ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది. ఇందులో 28 మంది యువకులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేశారని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సుండుపల్లి ఎస్ ఐ షేక్ హుస్సేన్ ముఖ్య అతిధిగా పాల్గొనడం జరిగింది, మరియు తను మాట్లాడుతూ మన అమర జవాన్లను స్మరించుకుంటూ రక్తదానం చేయడం అనేది చాలా అభినందిం చదగ్గ విషయమని, యువకులు ప్రతి మూడు నెలలకోసారి స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేయాలని, తను కూడా ఇప్పటివరకు 15 సార్లు రక్తదానం చేశానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మనోహర్, షబ్బీర్, రమేష్ కత్తి, వాణి, రెడ్డి రాణి, గణేష్, శ్రావణ్, నాసిర్, శివ, అమరనాథ్, ముఖ్తీయార్, చక్రి, నాసిర్, వేణు కత్తి, పూణీత్, అస్లాం, మహబూబ్ బాషా, సంతోష్, నారాయణ, మరియు దీపా బ్లడ్ బ్యాంక్ సిబ్బంది ప్రసాద్, నరేష్, చంద్రహాస్ తదితరులు పాల్గొన్నారు.



**రైల్వేకోడూరు మేజర్ న్యూస్ :** తెలంగాణ రాష్ట్రం వరంగల్ జిల్లా భూపాలపల్లి నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు గండ్ర వెంకటరమణారెడ్డి సతీమణి వరంగల్ జిల్లా పరిషత్ చైర్మన్ గండ్ర జ్యోతి ఆధ్వరంలో భూపాలపల్లి నుండి తిరుమల మహా పాదయాత్ర చేస్తున్న తరుణంలో శనివారం ఉదయం కోడూరు మండలం అనంతరాజంపేట గ్రామంలో ప్రవేశించిన సందర్భంగా వారికి ప్రభుత్వ విప్ శాసనసభ్యులు కొరముట్ల శ్రీనివాసులు స్వాగతం పలుకుతూ శాలువాతో గజమాలతోను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉప మండల అధ్యక్షుడు రామిరెడ్డి ధ్వజా రెడ్డి, జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ సుకుమార్ రెడ్డి, ఉప సర్పంచ్ శివసాయి, నగిరిపాడుశివారెడ్డి,రమణారెడ్డి, సర్పంచ్ రఫీ, శ్రీనివాసులు రెడ్డి, బికె మని,డీవీ రమణ,కరీముల్లా,సిద్దు,సుకుమార్, ఇర్ఫాన్,విజయకుమార్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## పట్టణ ప్రజలకు స్వచ్ఛమైన నీరు అందించాలి

### మున్సిపల్ కమిషనర్ రమణారెడ్డి

**పులివెందుల మేజర్ న్యూస్ :** పులివెందుల పట్టణ ప్రజలకు స్వచ్ఛమైన నీరు అందించాలని,మునిసిపల్ కమిషనర్ రమణా రెడ్డి శనివారం పురపాలక సంఘానికి చెందిన ఫిల్టర్ హౌజ్ ను అక్కడి మోటార్లను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ రమణారెడ్డి మాట్లాడుతూ పులివెందుల పట్టణ పరిధిలో ప్రజలకు స్వచ్ఛమైన నీరు అందేలా సిబ్బంది చూడాలని,కచ్చితమైన కొలమానం ప్రకారం నీటి నందు ఆలం,క్లోరిన్ కలపాలని సిబ్బందికి సూచించారు . అలాగే పట్టణ పరిధిలో ఎక్కడైనా నీటి సమస్య ఉంటే తమ దృష్టికి తీసుకొస్తే వెంటనే చర్యలు చేపడతామని, రానున్న ఎండా కాలాన్ని దృష్టిలోఉంచుకొని పట్టణ పరిధిలో ఎక్కడ నీటి సమస్య తెలపకుండా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమం నందు మునిసిపల్ డి.ఈ.చిదానంద రెడ్డి శానిటరీ ఇన్స్పెక్టర్ మురళీధర్ ఇంజినీర్లు పాల్గొన్నారు.



## జగన్ రెడ్డి అరాచక పరిపాలనపై లోకేశ్ పూరించిన నాధమే 'శంఖారావం"



**పులివెందుల మేజర్ న్యూస్ :** జగన్ మోహన్ రెడ్డి, వైసీపీ నాయకుల అరాచకాలకు వ్యతిరేకంగా తెలు గుదేశం పార్టీ టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ పూరించిన నాధమే శంఖారావం యమ్మనూరు విశ్వనాథ రెడ్డి చెప్పుకురాగాయు వగళం పాదయాత్రలో నారా లోకేష్ పర్యటించని నియోజకవర్గాల్లో శంఖారావంతో పర్యటించి జగన్ రెడ్డి ప్రభుత్వ దౌర్జన్యాలపై ప్రజలకు, కార్యకర్తలకు తెలియజేయనున్నారని తెలుగు యువత ప్రధాన కార్యదర్శి అక్కులుగారి విజయ్ కుమార్ రెడ్డి మీడియా సమావేశంలో తెలియజేశారు. నిరుద్యోగంతో యువత ఇబ్బందులు పడుతుండగా, ధరల పెరుగుదలతో రాష్ట్ర ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని లింగాల రైతు విభాగ అధ్యక్షులు పెద్దమల్లు రాఘవ రెడ్డి యువకుల తరపున మాట్లాడుతూ యువకులు కదిలి రావాలని పిలునిచ్చారు. రాష్ట్ర ప్రజలకు భరోసా కల్పించేందుకు టీడీపీ 'శంఖారావం' అనే కీలక ప్రచారానికి శ్రీకారం చుట్టారనినారా లోకేష్ రాష్ట్రవ్యాప్తంగా శంఖారావం చేపట్టనున్నారని ఈ శంఖారావం ఖచ్చితంగా విజయవంతం అవుతుందని ప్రింట్ మీడియా ద్వారా మేకల విజయ భాస్కర్ రెడ్డి చెప్పుకొచ్చారు. ఇందులో భాగంగా రానున్న 40-50 రోజుల్లో 120 అసెంబ్లీ నియోజకవర్గాల్లో నారా లోకేష్ పర్యటించనున్నారని ఒక్కరోజులో మూడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో శంఖారావం కార్యక్రమం జరుగుతుందని, శంఖారావం ద్వారా ఆయా ప్రాంతాల్లోని ప్రజల సమస్యలను ఇంటరాక్టివ్ సెషన్స్ ద్వారా నోట్ చేస్తారని అలాగే శంఖారావం ద్వారా బాబు హామీ-భవిష్యత్తుకు హామీ కార్యక్రమంలో ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్ళి రాష్ట్రవ్యాప్తంగా ప్రజలకు వివరిస్తూ ప్రతి ఇంటికీ చేరుఅవుతారని దేవిరెడ్డి గురివి రెడ్డి స్పష్టం చేశారు. ఇప్పటికే యువగళం పాదయాత్ర పేరుతో రాష్ట్ర వ్యాప్తంగా అన్నీ గ్రామాల్లో, పట్టణాల్లో నారా లోకేశ్ పర్యటించారని,జగన్ ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాలపై, అరాచక పాలనపై గొంతెత్తి ప్రజలకు మద్దతుగా నిలిచారని వైఎస్సార్‌సీపీ నేతల అవినీతి, అన్యాయానికి వ్యతిరేకంగా 220 రోజుల పాటు 3132 కిలోమీటర్ల మేర పాదయాత్ర చేశారని లింగాల మండల యువ నాయకులు నరాల ప్రదీప్ రెడ్డి మీడియా వేదికగా చెప్పుకొచ్చారు. జగన్ రెడ్డి ప్రభుత్వంలో బాధితులుగా మారిన అన్ని వర్గాల ప్రజలకు పాదయాత్ర ద్వారా నారా లోకేష్ భరోసాఇచ్చారనియువగళం పాదయాత్రను ఉత్తరాంధ్రలో కొనసాగించా లనుకున్నా టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు అక్రమ అరెస్ట్‌తో అడ్డంకులు ఎదురయ్యాయనిశంఖారావం పార్టీ కార్యకర్తలు నారాలోకేష్‌వైపుమరింత చేరువ య్యేలా చేస్తుందని ఈ కార్యక్రమం ద్వారా కార్య కర్తలు నేరుగా నారా లోకేష్‌తోతమఅభిప్రాయాలనుపంచుకునే అవకాశం ఉంటుందని అక్కులుగారి విజయ్ కుమార్ రెడ్డి ఈ మీడియా సమావేశం ద్వారా పులివెందుల అసెంబ్లీ ప్రజలకు తెలియజేశారు.

## ముస్లింలను మరోసారి మోసం చేసేందుకు వైకాపా నేతల పన్నాగం

### - రాష్ట్ర తెదేపా కార్యనిర్వాహక కార్యదర్శి యస్.యం.ఫర్వీన్ తాజ్



**కురబలకోట,మేజర్ న్యూస్ :** ముస్లిం మైనార్టీలను మరోసారి మోసం చేసేందుకు వైకాపా నేతల పన్నాగం పన్నుతున్నారని రాష్ట్ర తెదేపా కార్య నిర్వాహక కార్యదర్శి యస్.యం. ఫర్వీన్ తాజ్ ఆరోపించారు. శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ గుంటూరు జిల్లా,నంబూరు,మర్కస్ వేదికగా తబ్లిగి ఇస్తిమాకు ఎంపీ మిథున్ రెడ్డి సహకారంతో ప్రత్యేక రైలు ఏర్పాటు చేసినట్లు మదనపల్లె నియోజకవర్గం వైసీపీ ఇన్చార్జ్ నిసార్ అహ్మద్,రాష్ట్ర మైనార్టీ కమిషన్ చైర్మన్ ఇక్బాల్ అహ్మద్ మీడియా వేదికగా తెలియజేశారన్నారు. ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకొని ఈ ప్రాంత ముస్లిం మైనారిటీలు మొలకలచెరువు,సిటిఎం,రైల్వే స్టేషనుకు చేరుకుని ప్రయాణం కోసం రైలు ఎక్కిన తర్వాత రైల్వే అధికారులు ఇక్కడ ఉచితంగా ఎవరికి టికెట్లు రిజర్వేషన్ చేయలేదని టికెట్ రిజర్వేషన్ ఉన్నవారు మాత్రమే ప్రయాణించగలరని,లేని పక్షంలో మీకు ఇబ్బందులు అవుతాయని చెప్పడంతో వెళ్లిన ముస్లిం మైనారిటీలు నిర్ఘాంత పోయి నిరాశతో వెనుతిరిగారన్నారు. రూలింగ్ ప్రభుత్వంలో ఉన్న ముస్లిం మైనారిటీ నాయకులు ఈవిధమైన చర్య లకు పాల్పడటం వల్ల ఈ ప్రాంత ముస్లిం మైనార్టీల మనోభావాలు దెబ్బతిన్నాయని,వీరికి ముస్లిం మైనారిటీల పైన చిత్తశుద్ధి ఉంటే బేషరత్తుగా క్షమాపణ చెప్పాల న్నారు. ఎన్నికలు సమీపిస్తున్న వేళ ముస్లిం మైనారిటీలను మరోసారి తప్పుదోపట్టిం చేందుకు ఆ పార్టీ పన్నాగం పన్నుతోంద న్నారు. ఇప్పటికైనా ఇలాంటి విధానాలను మానుకోవాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో షఫీవుల్లా,రెడ్డిపీర్, సాదిక్ బాషా,శత్రుఘ్న, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థి,విద్యార్థుల తల్లిదండ్రుల ఆకాంక్షలు నెరవేర్చండి




**కలసపాడు మేజర్ న్యూస్** : కలసపాడు మండలం లోని పెండ్లి మరి కస్తూరి గాంధీ బాలికల పాఠశాలలో విద్యార్థులు పది,ఇంటర్ పబ్లిక్ పరీక్షలను చక్కగా రాసి ఉత్తమ ఫలితాలు సాధించి తల్లిదండ్రుల ఆకాంక్షలు నెరవేర్చాలని రాష్ట్రపతి అవార్డు గ్రహీత దాదా పీర్ జన విజ్ఞాన వేదిక జిల్లా కార్యవర్గ సభ్యులు ఖాసీం వల్లి పిలుపునిచ్చారు. మండలంలోని పెండ్లిమర్రి కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయం నందు ప్రిన్సిపల్ రెడ్డి జ్యోతి ఆధ్వర్యంలో పది,ఇంటర్ విద్యార్థినులకు పబ్లిక్ పరీక్షలపైఅవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దాదాపీర్,ఖాసీం వల్లి మాట్లాడుతూ విద్యార్థులు చక్కని చేతిరాతతో పరీక్షలు రాస్తే మంచి మార్కులు సాధించవచ్చని అన్నారు. విద్యార్థులు బృంద చర్చలలో పాల్గొని పాఠ్యాంశాలపై చర్చించుకుంటే విషయం చాలా కాలం జ్ఞాపకం ఉంటుందన్నారు. ఒక ప్రణాళిక ప్రకారం ఉన్న సమయాన్ని సద్వినియోగం చేసుకొని పరీక్షలకు సన్నద్ధం కావాలన్నారు. తెల్లవారుఝామున నాలుగు గంటల నుండి చదివితే ప్రయోజనం అన్నారు. అనవసరమైన భయాందోళనలు వీడి పరీక్షలకు సిద్ధం కావాలన్నారు. ఒత్తిడిని అధిగమిస్తే విజేతలుగా నిలుస్తారన్నారు. విద్యార్థులకు పది,ఇంటర్ పబ్లిక్ పరీక్షలపై చక్కటి అవగాహన కల్పించిన దాదా పీర్, ఖాసీం వల్లి లను ఉపాధ్యాయులు, విద్యార్థినులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది విజయలక్ష్మి, విద్యార్థినులు పాల్గొన్నారు.



## బీటెక్ రవి జన్మదిన సందర్భంగా అంజన్నకు ప్రత్యేక పూజలు

### ఉన్నత స్థానాలలో రాణించాలని అక్కులగారివిజయ్ ప్రత్యేక పూజలు



**చక్రాయపేట మేజర్‌న్యూస్ :** పులివెందుల నియోజకవర్గ చక్రాయపేట మండలం శ్రీ గండి క్షేత్రం ఆలయంలో తెలుగుదేశం పార్టీ పులివెందుల ఇంచార్జ్ బీటెక్ రవి జన్మదిన పురస్కరించుకొని శనివారం అంజన్నకు ప్రత్యేక పూజలు నిర్వహించి, బీటెక్ రవి ఉన్నత స్థానాలలో రాణించి భగవంతుడు ఆశీర్వదించాలని తెలుగుయువత ప్రధాన కార్యదర్శి అక్కులుగారి విజయ్ కుమార్ రెడ్డి ఆలయ ప్రధాన అర్చకుల చేత సంకల్పము ,సహస్రనామార్చన, ఆకు పూజ తదితర ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా విజయ్ మాట్లాడుతూ ముందుగా బీటెక్ రవికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఇలాంటి జన్మదిన వేడుకలను మరెన్నో జరుపుకోవాలని, రానున్న సార్వత్రిక ఎన్నికలలో భగ వంతుడు ప్రజలు ఆశీర్వదించి పులివెందుల నియోజకవర్గ ప్రజలకు తెలుగుదేశం పార్టీ తరపున అభివృద్ధి సేవలు అందించే విధంగా గండి వీరాంజనేయ స్వామిని వేడుకోవడం జరుగుతుందని తెలిపారు. అనంతరం ఆలయ నిర్వాహకులు తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలోలింగాలమండలంకన్వీనర్ ఎమ్మానూరువిశ్వనాథ రెడ్డి , ఇతర చక్రాయపేట మండల టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు

# దౌలతపురంలో "పల్లెకు పోదాం"కార్యక్రమం



### కేంద్రం ప్రవేశపెట్టిన పథకాలను ప్రజలకు వివరించిన బీజేపీ నేతలు

**చెన్నూరు మేజర్ న్యూస్:** బీజేపీ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చెప్పట్టిన పల్లెకు పోదాం కార్యక్రమంలో భాగంగా శనివారం చెన్నూరు మండలం దౌలతాపురం ఎస్టీ కాలనీ, పరిసర గ్రామాలలో బీజేపీ మండల అధ్యక్షులు గాడి భాస్కర్ ఆధ్వర్యంలో బీజేపీ నాయకులు,కార్యకర్తలు కలిసి గ్రామాలలో పర్యటించారు.పల్లెకు పోదాం పర్యటనలో ఇంటి ఇంటికి వెళ్లి కేంద్ర ప్రభుత్వ పథకాలను వివరిస్తూ విశ్వకర్మ యోజన,80 కోట్ల మంది భారతీయులకు ఆహార భద్రత, రైతు సంక్షేమానికి భరోసా కింద పిఎం కిసాన్,ఉజ్వల యోజన పథకం ద్వారా 31.54 కోట్ల ఇళ్లకు ఎల్పిజి కనెక్షన్లు,ముస్లిం మహిళలకు ఆత్మగౌరవం భద్రతా హామీ కింద ట్రిపుల్ తలాక్, ప్రధానమంత్రి ఆవాస్ యోజన గ్రామీణ ప్రజల కోసం పక్కా ఇండ్లు నిర్మాణం,ఆయుష్మాన్ భారత్ పథకం ద్వారా ప్రపంచం లోనే అత్యంత భారీ ఆరోగ్య బీమా పథకం 12 కోట్ల కుటుంబాలకు ఆరోగ్య భీమా రక్షణ 26 కోట్లకు పైగా ఆయుష్మాన్ కార్డులు జారీ చేయబడిందని ప్రజలకు తెలిపారు.పీఎం జనోషధి పథకం, పీఎం జన్ ధన్ యోజన కింద 34.26 కోట్ల రూపే కార్డులు మం జూరు చేసి 2.05 లక్షల కోట్లకు పైగా డిపాజిట్లు చేశారని. మేక్ ఇన్ ఇండియాతో మెట్రో రైల్, దేశంలోని 20 నగరాలలో 878 కిలోమీటర్ల మెట్రోనెట్వర్క్వినియోగంలోఉంది.మిషన్ ఇంద్రధనస్సులో భాగంగా 4.45 కోట్ల మంది బాలులు,1.12 కోట్ల మంది గర్భిణీలకు టీకాలు వేశారు. నరేంద్ర మోడీ ఇటువంటి పథకాలు ఎన్నో ప్రవేశపెట్టి ప్రపంచంలోనే భారతదేశాన్ని అత్యున్నత స్థానంలో ఉంచేందుకు కృషి చేస్తున్నాడు.ఈ కార్యక్ర మంలో కమలాపురం నియోజకవర్గ కో కన్వీనర్ భరత్రెడ్డి,ఉపాధ్యక్షులులోమడ శివారెడ్డి,చెన్నూరు కన్వీనర్ బి వీర ప్రతాపరెడ్డి,ముకుందరెడ్డి,ప్రవాసి కార్యకర్త కాశి, శివరాం,కాశి విశ్వనాథ్,శివారెడ్డి,ఈశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.

## బిజెపి పథకాలను ప్రజలకు వివరించడానికే పల్లెకు పోదాం

### – భాజపా నాయకులు భగవాన్,పచ్చిపాల వసంత కుమార్ వెల్లడి



**మదనపల్లె,మేజర్ న్యూస్ :** భారతీయ జనతా పార్టీ,ప్రధాన నరేంద్ర మోడీ అమలు చేస్తున్న పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించడానికే పల్లెకు పోదాం కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు మదనపల్లి అసెంబ్లీ కన్వీనర్ భగవాన్,రూరల్ మండల అధ్యక్షులు పచ్చిపాల వసంత కుమార్ లు పేర్కొన్నారు.ఇందులో భాగంగా శనివారం మదనపల్లె రూరల్ మండలం,వేంపల్లి గ్రామంలో పల్లెకి పోదాం కార్యక్రమం కరపత్రాలను ప్రజలకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ మన సంకల్పం వికసిత్ భారత్ దేశమే ప్రథమ స్ఫూర్తితో దేశ నిర్మాణం కోసం నిరంతరం శ్రమించాలన్న ఆలోచన ధోరణి ప్రతి భారతీయుడు మదిలో పాదుకుంటాదని, దేశానికి ఇప్పుడు ఇదే మోదీ గ్యారంటీ అన్నారు.సబ్ కా సాత్ సబ్ కా వికాస్,సబ్ కా విశ్వాస్ అనే నినా దంతో ప్రధా నమంత్రి నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన పథకాలను వివరిస్తూ మోడీ ప్రభుత్వాన్ని మరొక్కసారి గెలిపించాలని,తద్వారా దేశ అభివృద్ధికి బాటలు వేయాలన్నారు. అదేవిధంగా గ్రామ సర్పంచ్ ఎంతో సంతోషంతో భవ్యమైన రామమందిర నిర్మాణం శ్రీబాలరాముని విగ్రహ ప్రతిష్ట పూర్తి చేసిన సందర్భంలో భారత ప్రధాని నరేంద్ర మోడీని అభినందిస్తూ అందరి తరపున కృతజ్ఞతలు తెలియజేశారు.

## నేడు ఉచిత వైద్య శిబిరం..



**వల్లూరు మేజర్‌న్యూస్ :** కడప తాడిపత్రి జాతీయ రహదారి గణేష్ పురం వద్ద శ్రీ వెంక టలక్ష్మి చారిటబుల్ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో నేడు ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు ట్రస్ట్ చైర్మన్ కూన ఈశ్వర్‌రెడ్డితెలిపారు. శని వారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కడప నగరానికి చెందిన ప్రముఖ వైద్యులు డాక్టర్ సునీల్ దత్తు ఫిజీషియన్ షుగర్‌వ్యాధి నిపుణులు, డాక్టర్ నరేంద్రనాథ్ రెడ్డి చిన్న పిల్లల వైద్య నిపుణులు ఉచిత వైద్య శిబిరం నందు వీరు అందు బాటులో ఉంటారన్నారు. మండల ప్రజలుఈఉచిత వైద్య శిబిరాన్ని సద్విని యోగం చేసుకోవాలన్నారు. ఉదయం 9గంటలనుండిమధ్యాహ్నం1గంటవరకువైద్యశిబిరాన్ని నిర్వహిస్తున్నామన్నారు.

## పర్యాటక ప్రాంతాలపై 'ఇంటాక్' కొత్త పుస్తకం




**మైదుకూరు మేజర్ న్యూస్ :** జిల్లాలోని పర్యాటక ప్రాంతాలు, వారసత్వ సంపదలపై కొత్తగా పుస్తకం తీసుకురావాలని ఇంటాక్ నిర్ణయించింది. ఇంటాక్ (భారత జాతీయ కళా వారసత్వ పరిరక్షణ సంస్థ) ఆధ్వర్యంలో శనివారం సంస్థ కార్యాల యంలో సమావేశం నిర్వహించారు. ఇంటాక్ జిల్లా ఛాప్టర్ కన్వీనర్ లయన్ మానస కె. చిన్నప రెడ్డి మాట్లాడుతూ దాదాపు 15 సంవత్సరాల క్రితం సిద్దవటం సీతారామయ్య కన్వీనర్‌గా, ఎం. జానకిరాం కో కన్వీనర్‌గా జిల్లా వారసత్వ విశేషాలతో పుస్తకం వెలువరించారని, మారుతున్న కాలానికి అనుగుణంగా, ఎన్నో మార్పులు సంతరించుకొన్న పర్యాటక, వారసత్వ ప్రాంతాల గురించి పూర్తిస్థాయి వివరాలతో పుస్తకం తేవాల్సి ఉందన్నారు. పూర్వ కన్వీనర్ ఎలియాస్ రెడ్డి కూడా అదే అభిప్రాయాన్ని బల పరిచారు. వై.వి.యు. పరీక్షల నియంత్ర ణాధికారి ఆచార్య ఎన్. ఈశ్వర రెడ్డి, చిత్రకళ విభాగం ప్రతినిధి సిహెచ్. వెంకటేష్, రాయలసీమ టూరిజం అండ్ కల్చరల్ సొసైటి ప్యాట్రన్ పద్మప్రియ చంద్రా రెడ్డి, కార్యదర్శి కొండూరు జనార్ధన రాజులు పలు సూచనలు చేశారు. పర్యాటక ప్రాంతాల ప్రచారం విషయంగా తన వంతు సహకారం ఇస్తానని లయన్స్ క్లబ్ ఆఫ్ కడప అన్నమయ్య అధ్యక్షులు పోతుల వెంకట్రామి రెడ్డి అన్నారు. స్థానిక ప్రముఖులు పయ్యావుల వేణుగోపాల్, వై.వి.యు. పాలకమండలి సభ్యులు ఆచార్య మూల మల్లికార్జున రెడ్డి మాట్లాడుతూ పుస్తకం కోసం ఫోటోలు, సమాచారం సేకరణకు కమిటీలను నియమిస్తే పని సులువు అవుతుంద న్నారు. డా. ఆర్. రంగనాథ రెడ్డి, పి.వి. రమేష్, శివయ్య, సంపత్, కె. సంజీవ రెడ్డి, సట్టి భారవి, రాఘవేంద్ర వర్మ,బోగాల కొండారెడ్డి, డా.చింత కుంట శివారెడ్డి, కవి కల్లూరు బాలయల్లారెడ్డి, డా.వెల్లాల వేంకటేశ్వరాచారి, తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.త్వరలో కార్యనిర్వాహక కమిటీలను ఏర్పాటు చేసేందుకు నిర్ణయించారు.

## పచ్చదనాన్ని పెంచడంలో విద్యార్థులు కృషి

### ప్రిన్సిపాల్ డాక్టర్ సలీం భాష..



**కడప మేజర్ న్యూస్ :** చదువుతోపాటు పరిశుభ్రత ముఖ్యం అంటున్న ఎస్ కే ఆర్ గవర్నమెంట్ కళాశాల విద్యా ర్థులు, ద్వితీయ శనివారం అయినందున సెలవు కావ డంతో కడప డిపార్ట్మెంట్ ఆఫ్ బాటని హెడ్ డాక్టర్ పి సుబ్ర హ్మణ్యం ఆధ్వర్యంలో తమ కళాశాల అయినా ఎస్ కె ఆర్ గవర్నమెంట్ కళాశాల ఆవ రణంలో పచ్చదనాన్ని పెంపొందించేందుకు కార్పొట్ గ్రాస్ ద్వారా ల్యాండ్ స్కేటింగ్ కార్యక్రమం చేపట్టారు, ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సలీం భాష మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతోపాటు పరిశుభ్రత అవసర మన్నారు, తాము చదువుకుండే కళాశాలను సొంత ఇంటిల భావిస్తూ పరిశు భ్రత చేయడం అభినందనీయమన్నారు, విద్యార్థులు అంతా పచ్చదనాన్ని పెం చడంలోకృషిచేయాలనితెలిపారు,అలాగేకడప డిపార్ట్మెంట్ ఆఫ్ బాటని డాక్టర్‌పి సుబ్రహ్మణ్యంమాట్లాడుతూచెప్పిన వెంటనే విద్యార్థులు కళాశాలలో పచ్చదనం పెంచడంలోముందుఉండడంఅభినందించదగ్గ విషయమని అభినందించారు,

## కాంగ్రెస్ వైపే యువత చూపు : కాంగ్రెస్లో చేరిన పలు కుటుంబాలు




**పులివెందుల మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షురాలుగా వైఎస్ షర్మిల బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ వైపు యువత ఆసక్తి చూపుతోందని పులివెందుల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వేలూరు శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు . శనివారం ఉదయం పులివెందుల పట్టణంలోని పలువురు యువత ఆయన ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిని వేలూరు శ్రీనివాసరెడ్డి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్ షర్మిల అడుగుజాడలలో రాష్ట్రంలోని కాంగ్రెస్ పార్టీ శ్రేణులు నడిచేందుకు సిద్ధంగా ఉన్నాయని పేర్కొన్నారు. పులివెందుల నియోజక వర్గంలో కూడా ఇంకా వేల సంఖ్యలో కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు యువత సిద్ధంగా ఉన్నారని ఆయన పేర్కొన్నారు. వచ్చే సార్వత్రిక ఎన్నికలలో గెలుపే ధ్యేయంగా కాంగ్రెస్ పార్టీ ముందడుగులు వేస్తోందని అన్నారు. వైయస్ షర్మిల రాకతో రాష్ట్ర కాంగ్రెస్ దిశా దశ మారిందని, ప్రత్యేక హొదా అవసరమని తెలుసుకున్న యువత కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రత్యేక హొదాను సాధించేందుకు సిద్ధమవుతున్నారని అందుకు వారిని కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానిస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వీరాంజనేయులు, ప్రేమ్ నాథ్, రవికుమార్, గంగా మహేష్, ఇర్ఫాన్, భరత్, ప్రతాప్, వీర చంద్ర, లోక్ దీప్, విష్ణు, ఇషాన్, తదితరులు కాంగ్రెస్ పార్టీలోకి చేరారు.

## దేవాదాయ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గంగయ్య

### గ్రూప్ ఆఫ్ టెంపుల్ చైర్మన్ సుధీర్ రెడ్డి

**పులివెందుల మేజర్ న్యూస్ :** కడప జిల్లా అన్నమయ్య జిల్లా దేవాదాయ శాఖ డీఈగా ఉన్న గంగయ్య పదోన్నతి పొంది వారు విజయవాడ హెడ్ ఆఫీస్ లో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్గా బాధ్యతలు స్వీకరించినారు. దేవాదాయ శాఖలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్గా పదోన్నతి పొందిన గంగయ్యకి పులివెందుల గ్రూప్ ఆఫ్ టెంపుల్స్ చైర్మన్ చింతకుంట సుధీర్ రెడ్డి పాలకమండల్ సభ్యులు పొట్టి పాటిమాధవాచారిపులివెందులదేవాలయశాఖ ఆలయ కార్యనిర్వహణ అధికారి రమణఆలయసిబ్బందితోకలిసిదుశాల్వా గజమాలతో సత్కరించి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో దేవాదాయ శాఖ సిబ్బంది. తదితరులు పాల్గొన్నారు



## ఘనంగా బిటెక్ రవి జన్మదిన వేడుకలు



**వేంపల్లె మేజర్ న్యూస్:** పులివెందుల తెలుగుదేశం పార్టీ ఇంచార్జీ మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి జన్మదిన వేడుకలను శనివారం ఆ పార్టీ నేతలు, శ్రేణులు ఘనంగా నిర్వహించారు. టిడిపి క్లస్టర్ ఇంఛార్జి పోతిరెడ్డి శివ ఆధ్వర్యంలో అనకాపల్లిలోని టిడిపి పార్లమెంటు ఇంఛార్జి బుద్ధ జగదీశ్వరరావు పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి వేడుకలు చేపట్టారు. అలాగే వేంపల్లె మండల టిడిపి మైనార్టీ కన్వీనర్ తెలంగాణవలి, కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో స్థానిక మదర్ థెరిస్సా అనాధ వృద్దాశ్రమంలోని వృద్ధులకు అన్నదానం, స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. అనంతరం వృద్ధులకు దుస్తులు పంపిణీ చేశారు. అలాగే టిడిపి నేతల మధ్య కేక్ కట్ చేసి పంచిపెట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ తమ అభిమాన నాయకుడు ఎమ్. రవీంద్రనాథ్ రెడ్డి(బిటెక్ రవి) పుట్టిన రోజును నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. నిండు, నూరేళ్లు ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉం డాలని ఆ భగవంతుని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి నేతలు మల్లాగణేష్, బద్దల మురళి, బుద్ధ భువనేశ్వర్, షేక్ రియాజ్, వరప్రసాద్, వేంపల్లె నేతలు రామమునిరెడ్డి, మహమ్మద్ షబ్బీర్, ఎస్పీ జయచంద్రారెడ్డి, షరీఫ్, ఇలియాస్, అల్లాబకష్, రెడ్డయ్య, నాగసుబ్బయ్య తదితర టిడిపి శ్రేణులు పాల్గొన్నారు.



# పేదల ఆకలి తీరుస్తున్న సేవా తత్పరుడు చల్లా రాజగోపాల్



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** పేదల ఆకలి తీరుస్తున్న సేవా తత్పరుడు చల్లా రాజగోపాల్ యాదవ్ అని ప్రముఖ వెటర్నరీ డాక్టర్ భాస్కర్ కొనియాడారు. రాష్ట్ర బీసీ నాయకులు ప్రొద్దుటూరు కృష్ణాలయ కమిటీ చైర్మన్ షూటింగ్ బాల్‌కడప జిల్లా అధ్యక్షుడు చల్లా రాజగోపాల్ యాదవ్ ఆధ్వర్యంలో శనివారం సందర్భంగా స్థానిక మైదుకూరు రోడ్ లోని అన్వర్ హోల్ వద్ద దాదాపు 800 మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ వెటర్నరీ డాక్టర్ భాస్కర్ విచ్చేసి ఈ సంద ర్భంగా ఆయన చల్లా రాజగోపాల్ యాదవ్ గురించి మాట్లా డుతూ చల్లా రాజ గోపాల్‌యాదవ్‌చేస్తున్న సేవా కార్యక్ర మాల గురించి వివరించారు. పేదల ఆకలితీరుస్తున్న చల్లారాజ గోపాల్ యాదవ్ మాధ వసేవే మానవసేవఅన్న సంకల్పంతో ప్రజల్లోగుర్తింపు రాణిస్తున్నారని వివరించారు. రాజ గోపాల్ యాదవ్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియ జేశారు. ఈకార్య క్రమంలో చల్లారవి శంకర్ యాదవ్, మూర బోయినశ్రీనివాస్ యాదవ్, చింతలరాఘవేంద్రయాదవ్,సీతంపల్లి రమణ, బంగిశివప్రసాద్, సోమా పురం చక్రవర్తి, నేలటూరు దస్తగిరి, ఈశ్వర్ రెడ్డి, ఏసు నాథ్‌రెడ్డి,ట్రైలర్‌ప్రసాద్,రవి,హరీష్,గం గాధర్ యాదవ్, రామయ్య యాదవ్, పాల్గొన్నారు.


# విలేఖరులు కావలెను

17 సంవత్సరాలుగా వెలువడుతున్న ప్రముఖ తెలుగు దినపత్రికలో పనిచేయడానికి మండల, నియోజకవర్గ, జిల్లా స్థాయిలో విలేఖరి, ఆర్.సి. ఇన్‌చార్జి, స్టాఫ్ రిపోర్టర్‌గా పని చేయడానికి వెంటనే దరఖాస్తు చేసుకోండి.

**కడప జిల్లా**
కడప నియోజకవర్గంలో
కడప సిటీ, క్రైం
టౌన్, అర్బన్
జమ్మలమడుగు నియోజకవర్గంలో
జమ్మలమడుగు అర్బన్,
మైలవరం,
పెద్దముడియం

ప్రొద్దుటూరు నియోజకవర్గంలో
ప్రొద్దుటూరు రూరల్, అర్బన్
మైదుకూరు నియోజకవర్గంలో
చాపాడు, ఖాజీపేట,
బీ మఠం
బద్వేలు నియోజకవర్గంలో
బద్వేలు ఆర్సీ ఇన్‌చార్జ్
బద్వేలు టౌన్,అర్బన్

**అన్నమయ్య జిల్లా**
రాయచోటిలో
రాయచోటి క్రైం, సంబేపల్లి
పీలేరు నియోజకవర్గంలో
గుర్రంకొండ
రాజంపేట నియోజకవర్గంలో
ఒంటిమిట్ట, వీరబల్లి
ఓబులవారిపల్లి, పెనగలూరు

మదనపల్లి నియోజకవర్గంలో
మదనపల్లి రూరల్, అర్బన్, క్రైమ్,
రామసముద్రం,
తంబళ్లపల్లె నియోజకవర్గంలో
పిటియం,
కడప వైఎస్సార్, అన్నమయ్య జిల్లాలలో అన్ని కేంద్రాల్లో పని చేయడానికి ఆసక్తి కలిగిన అనుభవజ్ఞులైన వారు సంప్రదించ వచ్చును.

సూర్య
యన్.ఆరీఫ్ అలి రీజినల్ మేనేజర్
ఇర్షాద్ బేగ్ బ్రాంచ్ మేనేజర్
సెల్ :
80740 10854
98854 04140
76720 42522


# ప్రతి వైసీపీ కార్యకర్త సైనికుల వలె పని చేయాలి

అభివృద్ధి ,సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి : ఎమ్మెల్సీ డిసి గోవిందరెడ్డి





**కలసపాడు మేజర్‌న్యూస్ :** కలసపాడు మండలం రానున్న 2024 ఎన్నికలు దృష్టిలో ఉంచుకొని ప్రతి వైసీపీ కార్యకర్త, వాలంటీర్ నుండి బూత్ కన్వీనర్ల వరకు రాష్ట్ర ప్రభుత్వం ఇంతవరకు చేసిన అభివృద్ధి మరియు సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి వారికి అవగాహన కల్పించి తిరిగి జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిగా రెండవసారి చూడాలని, అందరూ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసే విధంగా ఓటర్లను సిద్ధం చేయాలని ఎమ్మెల్సీ డి.సీ. గోవిందరెడ్డి తెలిపారు. శనివారం కలసపాడు మండలంలోని చిత్త రాజ మోహన్ రెడ్డి కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన బూత్ స్థాయి కన్వీనర్లు, కొకన్వీనర్లు ,రథసారథులు, వాలంటీర్లు,ఎంపీటీసీలు ఉత్సాహవంతులైన కార్యకర్తలతో కలిసి బూత్ స్థాయి లెవెల్ కార్యకర్తలతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ డి సి గోవింద రెడ్డి మాట్లాడుతూ, రానున్న ఎన్నికల్లో ప్రతి కార్యకర్త సైనికులు వలే పనిచేసే 60 నుండి 70 శాతం పోలింగ్ బూతులలో ఓట్లు నమోదయ్యే విధంగా చర్యలు చేపట్టాలని ఆయన తెలిపారు. ప్రజలలోకి ప్రచారానికి వెళ్లే ముందు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చేసిన సంక్షేమ పథకాలను ఒకసారి క్షుణ్ణంగా పరిశీలించి వాటిని ప్రజలకు తెలియపరచాలని అన్నారు. వాలంటీర్ కు ఇచ్చిన 50 కుటుంబాలలో జగనన్న సంక్షేమ పథకాల సమాచారాన్ని ఆ కుటుంబ సభ్యులందరికీ తెలియ పరచాలని అన్నారు. ఇలా ఒక్కొక్కరు ఒక్కొక్క సైనికుల వలె పని చేస్తే అత్యధిక మెజార్టీ వస్తుందని ఆయన చెప్పారు. అనంతరం ఏపీ టూరిజం డైరెక్టర్ రామ కృష్ణారెడ్డి మాట్లాడుతూ మండలంలో ప్రోటోకాల్ ఉన్న వ్యక్తులకు కూడా మాట్లాడే అవకాశం లేకుండా మండల నాయకులు చేస్తున్నారని ఆయన ఆవేదన చేశారు . పార్టీ బలోపేతం చేసేందుకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు బోధన బోయిన నిర్మలా నారాయణ మండల ఉపాధ్యక్షులు అన్నారెడ్డి విజయభాస్కర్ రెడ్డి రాజుపాలెం సర్పంచి సుధా రామకృష్ణారెడ్డి. కొత్తకోట సహకార సంఘ ప్రెసిడెంట్ పెద్దిరెడ్డి పురుషోత్తం రెడ్డి మండల జెఏసిసి కన్వీనర్ చిత్త రాజశేఖర్ రెడ్డి మండల వైసీపీ అధ్యక్షుడు సగిలి సుదర్శనం మండల వైసీపీ నాయకులు. అంకన్న గారి గురివిరెడ్డి దేవ సాని శ్రీని వాసరెడ్డి మండల వైసీపీ నాయకులు కార్యకర్తలు బూత్ కన్వీనర్లు గృహసారథులు మండల వైసీపీ సర్పంచులు మండల వైసీపీ ఎంపీటీసీలు ప్రజలు పాల్గొన్నారు


సూర్య
పాఠకులకు విజ్ఞప్తి

సూర్య పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. నేటి దినపత్రిక సూర్యలో ప్రచురితమయ్యే కథనాలు, వార్తలు మీకు నచ్చిన, నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తీసుకువస్తే మేము వార్తలను మరింత ఆసక్తికరంగా తీర్చిదిద్దడానికి వీలవుతుంది.

9885404140 ఫోన్ నెంబర్‌కు ప్రతి రోజూ ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల మధ్య మీ అభిప్రాయాలు తెలియజేయవచ్చు. మీరు చెప్పేది క్లుప్తంగా సూటిగా పద్ధతిగా వుండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగప డుతున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.

అభిప్రాయాలు పంపదలిస్తే...
ప్రజా స్పందన, నేటి దినపత్రిక సూర్య
వైఎస్ఆర్ కడప, అన్నమయ్య జిల్లాలు
8074010854,9885404140
ఈ నెంబర్లకు సంప్రదించండి


# పేదరికం నుండి ప్రజలు విజయం సాధించేందుకే వైసీపీ కృషి

– ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి

**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** పేదరికం నుండి ప్రజలు విజయం సాధించేందుకే వైసీపీ కృషి చేస్తోందని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి తెలిపారు. శనివారం మున్సిపాలిటీ అభివృద్ధిలో భాగంగా 24 వ వార్డు మౌలానా ఆజాద్ వీధి2 లో దాదాపు 40 లక్షల రూపాయలతో సిమెంట్ రోడ్డు డ్రైనేజీ కాల్వకు ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి భూమి పూజ నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పేదరిక నిర్మూలన కోసమే వైసీపీ ప్రభుత్వం కృషి చేస్తోందని, పేదరికం నుండి ప్రజలు బయట పడటమే వైసీపీ లక్ష్యమని, ఆ దిశగానే వైసీపీ ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. ప్రజా సంక్షేమమే వైసీపీ లక్ష్యమని, ప్రజా సేవకు, మౌలిక సదుపాయాల కల్పనకు ప్రొద్దుటూరు నియోజక వర్గంలోని తాను, ఛైర్మన్, పాలకమండలి సభ్యులతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా సీఎం జగన్ కృషి చేస్తున్నామని వివరించారు. టిడిపి నాయకులు అభివృద్ధి అంటే ఏమిటో గుర్తించలేదని, చదువు, ఆరోగ్యం, ఆహారం, అప్పులు లేని పేదరికం సాధిం చడం అభివృద్ధి కాదా అని ప్రశ్నించారు. ప్రజలు ఓటేసే ముందు ఇదంతా గుర్తించి ఓటేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ భీమునిపల్లి లక్ష్మీదేవి నాగరాజు, 24వ వార్డు కౌన్సిలర్ కమాల్ భాష, పట్టణ అధ్యక్షురాలు కోనేటి సునంద, వైఎస్ఆర్సిపి కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, వైఎస్ఆర్సిపి నాయకులు పాల్గొన్నారు.



# వైవియూలో ప్రొఫెసర్లకు పదోన్నతులు..

**కడప మేజర్‌న్యూస్ :** యోగి వేమన విశ్వవిద్యాలయంలో అసోసియేట్ ప్రొఫెసర్లు ఐదుగురు కెరీర్ అడ్వాన్స్ మెంట్ స్కీమ్ (సి.ఎ.ఎస్) ద్వారా ప్రొఫెసర్లుగా పదోన్నతులను అందుకున్నారు. ఒక అసిస్టెంట్ ప్రొఫెసర్ అసోసియేట్ ప్రొఫెసర్‌గా పదోన్నతి పొందారు. ఈ సందర్భంగా విశ్వ విద్యాలయ ఉపకులపతి ఆచార్య చింతా సుధాకర్, కులసచివులు ఆచార్య వైపి వెంకటసుబ్బయ్య, ప్రధానాచార్యులు ఎస్ రఘునాథరెడ్డి వారిని అభినందించారు. ఈ ఆరుగురికి పదోన్నతులకు సంబంధించి గత నెల 29వ తేదీన రాష్ట్ర గవర్నర్ నామిని, జాతీయ సంస్థలు, రాష్ట్ర రాష్ట్రీయతర విశ్వ విద్యాలయాల సబ్జెక్టుల నిపుణులతో ఇంటర్వ్యూలు జరిగిన విషయం తెలిసిందే. ప్రొఫెసర్లుగా ఎంపికైన వారిలో జి.మెర్సి విజేత ( ఇంగ్లీష్), ఎల్ మాధవి (మ్యాథమెటిక్స్), పార్వతి పొలిటికల్ సైన్స్ అండ్ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్), కే ఎస్ వి కృష్ణారావు (కెమిస్ట్రీ) ,రియాజున్నీసా ( బయోటెక్నాలజీ అండ్ బయో ఇన్ఫర్మేటిక్స్)ఉన్నారు. ఫైన్‌ఆర్ట్స్ విభాగానికి చెందిన డాక్టర్ మృత్యుంజయరావు అసిస్టెంట్‌ప్రొఫెసర్ నుంచి అసోసియేట్ ప్రొఫెసర్గా పదోన్నతి అందుకున్నారు.



# మోడీ విధానాలు దేశ ప్రజలకు పెను ప్రమాదం

– గ్రామీణ బంద్ , పారిశ్రామిక సమ్మెను జయప్రదం చేయండి




**పోరుమామిళ్ల మేజర్‌న్యూస్** : కేంద్ర కార్మిక,రైతు, వ్యవసాయ సంఘాల ఆధ్వర్యంలో ఫిబ్రవరి 16వ తేదీన జరిగే గ్రామీణ బంధు,పారిశ్రామిక సమ్మె జయప్రదం చేయాలని కోరుతూ పోరుమామిళ్ల ఆర్టీసీ బస్టాండ్ శ్రీనివాస హెూటల్ లో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి పిడుగు మస్తాన్,సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు యన్ .భైరవ ప్రసాద్ సంయుక్తంగా మాట్లాడుతూ.... మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్పొరేట్, మతోన్మాదవిధానాలు రైతుల పాలిట ఉరితాడులుగా మారి 5ఏళ్లలో 3 లక్షలమంది రైతులు ఆత్మహత్యలకు పాల్పడ్డారని, మోడీ తీసుకువచ్చిన 4 లేబర్ కోడ్స్ మూలంగా పరిశ్రమల్లో సంపద సృష్టించే కార్మికులను ఏ హక్కులు లేని బానిసలుగా మార్చాయని, కేంద్ర, రాష్ట్ర సంస్థలలో 23లక్షల పోస్టులు ఖాళీగా ఉన్న దేశంలో యువత ఉద్యోగాలు లేక నిరుద్యోగ భారత్ వెలిగిపోతుందని విమర్శించారు.ప్రతిరోజు దేశంలో మహిళలపై అత్యాచారాలు నిత్యకృత్యాలుగా మారాయని, దళితులను, గిరిజనులను, మైనారిటీలను రెండవ తరగతి పౌరులుగా మార్చేందుకు నిత్యం బీజేపీ ఐటి సెల్, మోడీకోసం భజన చేసే మీడియాలో విష ప్రచారం నిర్వహించబడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు.పరిశ్రమల్లోని కార్మికులు, సంఘటీత అసంగటిత,వ్యవసాయ కార్మికులు ఫిబ్రవరి 16 న బంద్ లో పాల్గొని జయప్రదం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి మండల అధ్యక్ష కార్యదర్శులు సపా, పిరయ్య, సహాయ కార్యదర్శి కేశవ , ఆటో నాయకులు , నరసింహులు, సిఐటియు మండల కార్యదర్శి చిన్నయ్య, ఆటో యూనియన్ అధ్యక్షులు ప్రసాదు, ఐద్వా సంఘం మండల నాయకురాల్లు బీబి ,లూర్దు మేరీ, గురయ్య తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ బాలశివ కళాశాలలో విద్యార్థుల వీడ్కోలు సమావేశం

– విద్యార్థులుపట్టుదలతో చదివితే ఏదైనా సాధించవచ్చు కళాశాల కరస్పాండెంట్ ,శ్రీ బాలశివ యోగేంద్ర మహారాజ్ స్వామి



**మైదుకూరు మేజర్‌న్యూస్** : మైదుకూరు లోని వనిపెంట రోడ్ లో ఉన్నటువంటి శ్రీ బాలశివ యోగేంద్ర మహారాజ్ డిగ్రీ కళాశాలలోఇంటర్ ద్వితీయ సంవత్సరం మరియు డిగ్రీ ఫైనలియర్ విద్యార్థులకు వీడ్కోలు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ఎస్బి సురేష్ బాబు, వైస్ ప్రిన్సిపల్ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ భూమిరెడ్డి రవి కళ్యాణ్ ఉపాధ్యాయ బృందం ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించగా శ్రీ బాలశివ కళాశాల సంస్థల అధినేత శ్రీ బాలశివ యోగేంద్ర మహారాజ్ స్వామీజీ ముఖ్య అతిథిగా హాజరు కావడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు పట్టుదలతో చదివితే ఏదైనా సాధించొచ్చని విద్యార్థులకు సూచించారు. ద్వితీయ సంవత్సరం డిగ్రీ ఫైనల్ ఇయర్ విద్యార్థులకు ఉన్నత చదువులపై మంచి పట్టు సాధించాలని వీడ్కోలు తెలిపారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఎంచుకోవాలన్నారు. నేటి సమాజంలో విద్యతోనే గుర్తింపు, హెూదా లభిస్తుందని తెలిపారు. చదువుకునే రోజుల్లోనే విద్యార్థులు తమ జీవితాలను ఎలా తీర్చిదిద్దుకోవాలో ఆలోచించి అందుకు తగినట్లు నిర్ణయాలు తీసుకోవాలన్నారు. తల్లిదండ్రులను దృష్టిలో ఉంచుకొని జీవిత లక్ష్యాలపై పయనం సాగించాలని ఉన్న ఊరును తల్లిదండ్రులను ఉపాధ్యాయులను ఎప్పుడు మర్చిపోకూడదని శ్రీ బాలశివ కళాశాలలో చదువుకున్న ప్రతి విద్యార్థి ప్రభుత్వ ఉద్యోగాలలో మరియు ప్రైవేట్ రంగాలలో అనేక విజయాలు సాధించారని జీవిత బాటలో మలుపుల నేటు వంటివి మన జీవిత గమ్యం వైపు నడిపిస్తాయని వాటిని దృష్టిలో ఉంచుకొని ధైర్యంతో కష్టనష్టాలను భరిస్తూముందుకువెళ్లాలని రాబోయే ఇంటర్మీడియట్ పరీక్షలయందుబాగా చదువుకొని మంచి మార్కులు తెచ్చుకోవాలని విద్యార్థులకు శుభాకాంక్షలు తెలపడం జరిగింది. కళాశాల ప్రిన్సిపల్ ఎస్ బి సురేష్ బాబు ఆధ్వర్యంలో బాల శివ యోగేంద్ర మహారాజ్‌స్వామి వారికి పూలమాలవేసి దుశ్యాలువతో సన్మానించడం జరిగింది. విద్యార్థి సంస్కృతిక కార్యక్రమాలతో స్పీచ్ లతో స్నేహితుల సెల్ఫీలతో తమకళాశాలలోతమతీపిగుర్తులను తప్పు ఒప్పులను ఉపాధ్యాయులు మరియు విద్యార్థుల మధ్య నెమరు వేసుకుంటూ జూనియర్ విద్యార్థులు సీనియర్ విద్యార్థులకు వీడ్కోలు తెలపడం జరిగింది.



# రైతులంటే నిర్లక్ష్యమా..!

తూతూ మంత్రంగా వ్యవసాయసలహా మండలి సమావేశం

హాజరుకాని ప్రజా ప్రతినిధులు – రైతుల సమస్యలపై చర్చించే నాథుడే లేరా..?



**చెన్నూరు మేజర్ న్యూస్:** వ్యవసాయ రైతుల సమస్యలను చర్చించటానికి నిర్వహించిన సలహా మండలి సమావేశం తూతూ మంత్రంగా ముగిసింది. రైతుల సమస్యలు చర్చించేవారే లేకుండాపోయారు.పూర్తిస్థాయిలో ప్రజా ప్రతినిధులెవరూ హాజరు కాకుండానే మమ అనిపించారు. మండలంలో రైతు భరోసా కేంద్రాలు ఉన్నపటికీ ఒక్కో నెలలో ఓ గ్రామపంచాయతీ సచివాలయ పరిధిలోని రైతు భరోసా కేంద్రాలలో సమావేశాన్ని ఏర్పాటు చేసి ఆ గ్రామ రైతులకు వ్యవసాయ పద్ధతులను వివరించేవారు అయితే అందుకే భినంగా వ్యవసాయ కేంద్రంలో వ్యవసాయ అధికారులు నామమాత్రంగా సమావేశాలు నిర్వహిస్తూ సభ్యులు లేకుండానే ఒకే చోటనే నెలల తరబడి సమావేశాలు ఏర్పాటు చేస్తూ వ్యవసాయ కేంద్రాలను నిర్వీర్యం చేస్తున్నారనే విమర్శలు రైతుల నుండి అధికంగా వినిపిస్తున్నాయి.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా లక్షలు ఖర్చు చేసి రైతు భరోసా కేంద్రాలు నిర్మించినప్పటికీ చాలా వరకు నిరుపయోగంగా తయారయ్యాయి.రైతు శ్రేయస్యధ్యేయంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి కోట్లాది రూపాయలు ఖర్చు చేసే రైతు భరోసా కేంద్రాలు నిర్మించడం జరిగింది అయితే స్థానిక వ్యవసాయ అధికారులు ముఖ్యమంత్రి ఆశయాలకు తూట్లు పొడుస్తూ రైతు భరోసా కేంద్రాలను నిరుపయోగం చేస్తున్నారు.ఇందులో భాగంగా ప్రతినెల గ్రామస్థాయిలో మండల స్థాయిలో వ్యవసాయ సలహా మండలి సమావేశాలను నిర్వహించాల్సి ఉండగా అవేవీ మాకు పట్టవు అన్నట్లుగా శుక్రవారం మండల పరిషత్ అధ్యక్షులు చాంబర్లో సభాధ్యక్షులు లేకుండా సభ్యులకు సమా చారం ఇవ్వకుండా ఫోటోల కోసం వ్యవసాయ సలహా మండలి సమావేశం అని తెలుపుతూ ఓ బ్యానర్ కట్టి సమావేశాన్ని మమ అనిపించిన ఘనత స్థానిక వ్యవసాయ అధికారులకే దక్కింది.వ్యవసాయ సలహా మండలి సమావేశానికి రైతులకు మండలి సభ్యులకు సమాచారం ఇచ్చి వారికి అధికారులు సూచనలు ఇవ్వడంతో పాటు రైతుల నుండి సభ్యుల నుండి సలహాలు తీసుకోవడం ఈ సమావేశ ఉద్దేశం. సభ్యులు లేకు ండా సభా అధ్యక్షులు లేకుండా సలహా మండల సమావేశం నిర్వహిం చడంపై సర్వత్రా చర్చ సాగుతోంది. గతంలో గ్రామాలలో,వ్యవసాయ అధికారులు సమావేశాలు నిర్వహించే వారని ప్రస్తుత అధికారులు ఫోటో కోసమే అన్నట్లుగా సాగిస్తున్నారని విమర్శలు వెలువెత్తుతున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ఆయా గ్రామాలలోని రైతు భరోసా కేంద్రాలలో వ్యవసాయ సలహా మండలిసమావేశాలునిర్వహించి మంచి సూచనలు సలహాలు ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని పలువురు రైతులు కోరుకుంటున్నారు.

# మాజీ సర్పంచ్ పట్టుపోగుల పుల్లయ్యను పరామర్శించిన రెడ్యం



**మైదుకూరు మేజర్‌న్యూస్ :** మైదుకూరు నియోజకవర్గంలోని ఖాజీపేట మండలం,రంగాపురంగ్రామానికిచెంది, ప్రస్తుతం ప్రొద్దుటూరు పట్టణంలో కాపురం ఉంటున్న అప్పనపల్లె మాజీ సర్పంచ్, మా ఆప్తులు పట్టుపోగుల పుల్లయ్య ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో చేయి విరిగింది. బెంగళూరు లోని ఓ ప్రైవేట్‌ఆసుపత్రిలోచికిత్స పొంది ప్రొద్దుటూరులోని వారి స్వగృహంలో విశ్రాంతి తీసుకుంటున్నారు.ఏపీఎస్‌ఆర్టీసీమాజీజోనల్‌చైర్మన్‌రెడ్యంవెంకటసుబ్బారెడ్డి శనివారంపట్టుపోగులపుల్లయ్యను పరామర్శించి,జరిగినసంఘటనగురించి అడిగి తెలుసుకున్నారు.పుల్లయ్యత్వరితగతినకోలుకోవాలనిరెడ్యం ఆకాంక్షించారు.

# మైదుకూరు అసెంబ్లీ కాంగ్రెస్ అభ్యర్థి కె.మల్లికార్జున రెడ్డి

– ఆంధ్ర రత్నభవన్ లో దరఖాస్తు



**దువ్వూరు, మేజర్‌న్యూస్:** రాబోవు సాధారణ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ మైదుకూరు నియోజకవర్గం అభ్యర్థిగా యువజన కాంగ్రెస్ మైదుకూరు అసెంబ్లీ ప్రెసిడెంట్ కొత్తపల్లి మల్లికార్జున రెడ్డి దరఖాస్తు చేసినట్లు మల్లికార్జునరెడ్డి తెలిపారు.శనివారం ఆయన మాట్లాడుతూ విజయవాడ ఆంధ్ర రత్న భవనంలో మైదుకూరుకాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేయడానికి దరఖాస్తు చేసుకున్నట్లు కొత్తపల్లె మల్లికార్జున రెడ్డి తెలిపారు. మైదుకూరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులుగా మరో ముగ్గురు దరఖాస్తు చేసినట్లు కాంగ్రెస్ పార్టీ వర్గాలు తెలి పాయన్నారు. ఏదిఏమైనా మైదుకూరు నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి 2024 అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేయబోతున్నారని దీనిని బట్టి తెలుస్తోంది.

## భూమిరెడ్డి వెంకటషణ్ముఖ ప్రియా పుట్టినరోజు సందర్భంగా నిరాశ్రయులకు ఆహార పొట్లాలు పంపిణీ

**మైదుకూరు మేజర్ న్యూస్ :** మైదుకూరులోని శ్రీ వెంకటేశ్వర చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వెంకటాపురం గ్రామానికి చెందిన భూమిరెడ్డి గౌరీ శంకర్, భూమిరెడ్డి రమాదేవి దంపతుల కుమార్తె భూమిరెడ్డి వెంకటషణ్ముఖ ప్రియా పుట్టినరోజు సందర్భంగా మైదుకూరులోని నిరాశ్రయులకు ఆహార పొట్లాలు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీ వెంకటేశ్వర చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఏపీ శివ మరియు జాయింట్ సెక్రెటరీ భూమిరెడ్డి రవి కళ్యాణ్ మాట్లాడుతూ పుట్టినరోజు సందర్భంగా ఈ విధంగా నిరాశ్రయులకు సహాయం చేయాలని దాతృత్వంతో ముందుకు వచ్చిన భూమిరెడ్డి గౌరీ శంకర్ మరియు రమాదేవి కుటుంబానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలపడం జరిగింది. ఏదైనా కార్యక్రమాలలో పూటకు లేని పేదలకు నిరాశ్రయులకు సహాయం చేయాలని గుణంతో ముందుకొచ్చే వారికి కార్యక్రమాలలో మిగిలిపోయిన ఆహారం చెత్త కుండీలలో పడి వేయకుండాఫోన్ 9000521787, 6300323862,,9491944637,ద్వారా ఒక సమాచారం అందిస్తే ఆ మిగిలిపోయిన ఆహారం నిరాశ్రయులకు అనాధాశ్రమాలకు మీ పేరిట శుభాకాంక్షలు తెలుపుతూ ఆ ఒక్కపూట అయిన వారికి, భోజనము సహాయంచేసినవారుగా అన్నదాత సుఖీభవ అన్నట్టుగా వారి కడుపు నింపిన వారము అవుతామని తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీ వెంకటేశ్వర చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు యూనస్, సునీల్, శ్రీను, చిన్నయ్య తదితరులు పాల్గొన్నారు.



సూర్య
www.suryaa.com

# రక్తదానం ఉన్నతమైన కార్యక్రమం: జేబివియస్ ది ప్రిజర్వర్ సేవ సమితి



**కడప బ్యూరో మేజర్‌న్యూస్ :** ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో రక్తం దొరకడం ఎంతో కష్టంగా ఉందని యువత సేవా దృక్పథంతో ముందుకు వచ్చి రక్తదానం చేసి ఒక మనిషి ప్రాణాన్ని నిలబెట్టడంలో సహాయం చేయాలని ముఖ్య అతిథిగా విచ్చేసిన నెహ్రూ యువ కేంద్ర డిస్టిక్ యూత్ ఆఫీసర్ మణికంఠ అన్నారు. జే.బి.వి. యస్. ది ప్రిజర్వర్ సేవ సమితి అధ్వర్యంలో ప్రాజెక్ట్ ఔషధ సమర్పణలో భాగంగా కడప నగరం లోని స్థానిక నాగార్జున మహిళ డిగ్రీ కళాశాల మరియు కడప యూత్ హాస్టల్ నందు ఒకేసారి రక్తదాన శిబిరాలను ఏర్పాటు చేయడం జరిగింది, ఈ సందర్భంగా ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్ మరియు సంస్థ వ్యవస్థాపకుడు అయిన ఎం అశోక్ మాట్లాడుతూ అత్యవసర పరిస్థితిలో రక్తం ఎంతో అవసరం పడుతుందని అన్నారు.ఈ రక్తదాన శిబిరంలో అబ్బాయిలే కాకుండా 20 మందికి పైగా నాగార్జున మహిళా డిగ్రీ కళాశాలకు చెందిన అమ్మాయిలు రక్తదానం చేయడం తనకి ఎంతో సంతోషాన్ని ఇచ్చిందన్నారు. ఈ రక్తదాన శిబిరంలో రక్తదానం చేసిన విద్యార్థినీ విద్యార్థులకు నాగార్జున మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సూర్యనారాయణ రెడ్డి అభినందనలు తెలిపారు. రెండు రక్తదాన శిబిరాలకు కలిపి 55 యూనిట్లు పైగా కలెక్ట్ చేసినందుకు రిమ్స్ సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు, ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ సుబ్బ నరసయ్య,రిమ్స్ సిబ్బంది, సంస్థ సభ్యులైన అయిషా,ప్రియా, మహిత, సులమాన్, యుగంధర్, మునివర్ధన్ యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు..




# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే రాచమల్లు



**ప్రొద్దుటూరు అర్బన్ మేజర్‌న్యూస్ :** మండలంలోని తాళ్లమాపురం గ్రామంలోనూతనంగా నిర్మించిన ప్రాథమికఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించిన శాసనసభ్యులు రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి. ఈ కార్యక్రమంలోఆప్కాబ్ చైర్పర్సన్ మల్లెలఝాన్సీ రాణి,మండలాధ్యక్షుడు శేఖర్ యాదవ్, సర్పంచ్ కొండారెడ్డి, ఉపసర్పంచ్ శ్రీనివాసులు రెడ్డి,ఎంపీటీసీ సుబ్బరాయుడు,గ్రామ వైఎస్ఆర్ సీపీ నాయకులుతుపాకుల భాస్కర్ రెడ్డి,వీరారెడ్డి, సీతంపల్లి రవి, డాక్టర్లు,గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# టీడీపీలో చేరిన రామనపల్లి, మోడల గ్రామస్తులు

## పార్టీ కండువాలు కప్పి సాధారంగా ఆహ్వానించిన పుత్తా



**చెన్నూరు మేజర్‌న్యూస్:** మండలంలోని రామనపల్లి పంచాయతీలోని రాచినాయపల్లి, మోడల గ్రామాల్లో టీడీపీ నాయకుడు బుజ్జన్న ఆధ్వర్యంలో దాదాపు 100 కుటుంబాలు కమలాపురం నియోజకవర్గం టీడీపీ ఇంచార్జి పుత్తా నరసింహా రెడ్డి సమక్షంలో వైసీపీ నుండి శనివారం టీడీపీలో చేరారు.వీరికి పుత్తా నరసింహా రెడ్డి టీడీపీ పార్టీ కండువాలు కప్పి సాధారంగా పార్టీలోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో టీడీపీ బీసీ సెల్ పార్లమెంట్ అధికార ప్రతినిధి వేల్పుల సుబ్రహ్మణ్యం,రామనపల్లి టీడీపీ నాయకులు,ఆయా గ్రామాల టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

# రిజిస్టర్ ఆఫీసులో యుద్ధ ప్రాతిపదికన చర్యలు



**చిట్వేలి మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం ఇటీవల సబ్ రిజిస్టర్ ఆఫీస్ లో జరిగిన అగ్నిప్రమాదం వల్ల ఆస్తి నష్టం సంభవించడం జరిగింది . రికార్డులు భద్రపరిచిన రూముకు ఎలాంటి ఇబ్బంది కలగకపోవడంతో మండల ప్రజలు సబ్ రిజిస్టర్ ఆఫీస్ సిబ్బంది ఊపిరి పీల్చుకున్నారు. ఎలాగైనా సరే తిరిగి సబ్ రిజిస్టర్ ఆఫీస్ లో కార్యక్రమాలు సోమవారము నుండి జరిపించాలి అనే రీతిగా సబ్ రిజిస్ట్రార్ తో సహా వారి సిబ్బంది సెలవు దినాలలో కూడా ఆఫీసులోనే ఉంటూ ఆఫీసు పరిసరాలన్నీ పరిశుభ్రం చేసుకుంటూ చర్యలు తీసుకుంటున్నారు. వీరాంజనేయ రాజు అతనికి సంబంధించిన టీం అహర్నిశల కష్టపడుతూ ఉంది. సబ్ రిజిస్టర్ ఆఫీసర్ శ్రీనివాసులు ప్రత్యక్షంగా దగ్గర ఉండి కార్యక్రమంలో పాల్గొంటూ వారి దగ్గర పని చేయిస్తున్నారు కేవలం కంప్యూటర్ రూమ్లో మాత్రమే షార్ట్ సర్క్యూట్ కారణంగా నష్టం జరిగినదని సిబ్బంది తెలియజేయడం జరిగింది పూర్తిగా కార్యాలయానికి అన్ని రకాల పటిష్టమైన ఇబ్బంది కలగకుండా ఉండే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు సబ్ రిజిస్టర్ తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో సబ్ రిజిస్టర్ ఆఫీస్ సిబ్బంది నజీర్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు

# ఫిష్ ఆంధ్రాను ప్రారంభించిన ఎమ్మెల్యే రాచమల్లు

**ప్రొద్దుటూరు మేజర్ న్యూస్ :** స్థానిక పట్టణం నందు కొర్రపాడు రోడ్డులో ఉన్న సన్ రైస్ కౌంటీ పక్కన నూతనంగా ఫిష్ ఆంధ్రా, జిపి గ్రాండ్స్ రెస్టారెంట్ ను శనివారం సాయంత్రం స్థానిక శాసనసభ్యులు రాజమౌళి శివ ప్రసాద్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా యజమానులు మాట్లాడుతూ ఈ ఫిష్ ఆంధ్రాలో ప్రతిరోజు టిఫిన్లు, టి, స్టార్టర్స్, ఫిష్ ఫ్రైస్, బిర్యాని, సి ఫుడ్, లభించును, శుచి,శుభ్రత, నాణ్యత, అందరికీ అందుబాటులో ధరలలో అందరికీ లభించును. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ భీమునిపల్లి లక్ష్మీదేవి నాగరాజు, ఆప్కాబ్ చైర్పర్సన్ మల్లెల ఝాన్సీ రాణి, యజమానులు ప్రభాకర్, కోటేశ్వరరావు, ప్రసాద్, నామాల సుధాకర్, వైసిపి నాయకులు, పాల్గొన్నారు.





రైల్వేకోడూరు మేజర్ న్యూస్ : రైల్వే కోడూరు పట్టణంలోని పగడాలపల్లిలో దాదాపు 30 లక్షల రూపాయలతో అండర్ డ్రైనేజీ పైప్ లైన్, నూతనంగా సిమెంట్ రోడ్ పనులను ప్రభుత్వ విప్ శాసనసభ్యులు కొరముట్ల శ్రీనివాసులు పరిశీలించారు.ఆయన మాట్లాడుతూ డ్రైనేజీ , సీసీ రోడ్ల పనులులో రాజీ పడకుండా పటిష్టంగా ఉండేటట్లు చేయాలని పంచాయతీ అధికారులకు, కాంట్రాక్టర్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ తోట శివ సాయి, పట్టణ అధ్యక్షుడు సిహెచ్ రమేష్, వార్డు మెంబర్ కరిముల్లా,ఆజాద్, నగిరిపాడు శివారెడ్డి, అనంత రాజుపేట ఎంపీటీసీ బండారు మల్లికార్జున,రమణారెడ్డి, సిద్దు, వైసీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మైదుకూరు నియోజకవర్గ గెలుపు ఓటములను నిర్ణయించే సామాజిక వర్గం

## మైదుకూరు మునిసిపల్ చైర్మన్ మాచనురు చంద్ర వైఎస్ఆర్సిపి నీ వీడబోతున్నాడా? - మాచనురు చంద్ర పయనమెటు?

**మైదుకూరు మేజర్‌న్యూస్ :** మైదుకూరు నియోజకవర్గ గెలుపు ఓటముల ను నిర్ణయించే సామాజిక వర్గం మైదుకూరు మునిసిపల్ చైర్మన్ మాచనురు చంద్ర వైఎస్ఆర్సిపి నీ వీడబోతున్నాడామాచనురు చంద్ర పయనమెటుమచనురు కు మైదుకూరు ఎమ్మెల్యే రఘురామి రెడ్డికి దూరం పెరిగిందా పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు మైదుకూరు మునిసిపల్ చైర్మన్ మచనూరు చంద్రను కలిసిన జనాసేన పార్టీ రాయలసీమ ఇంఛార్జ్ అమంచి స్వాములు.కడప జిల్లా మైదుకూరు మున్సిపాలిటీ చైర్మన్ మాచనురు చంద్ర ను జనాసేన పార్టీ రాయలసీమ ఇంఛార్జ్ అమంచి స్వాములు కలిశారు.పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు మున్సిపల్ చైర్మన్ చంద్రాను కలిసి పార్టీ లోకి ఆహ్వానించామన్నారు. పార్టీలో తగినంత గుర్తింపును ఇస్తామన్నారు. రాష్ట్రం లో గతం లో అత్యంత ప్రతిష్టాత్మకంగా జరిగిన మునిసిపల్ ఎన్నికలలో గెలిచి మునిసిపల్ చైర్మన్ పదవి నీ చేపట్టినచంద్ర. దాదాపు 10 నెలల నుండి చంద్ర కు ఎమ్మెల్యే మధ్యసంబంధాలుదెబ్బతిన్నాయి. చైర్మన్ ఎమ్మెల్యే తో కలవకుండా విడి విడిగా పార్టీ కార్య క్రమాలు చేస్తున్నాడు. దివంగత ముఖ్య మంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి వేడుకలు ఎమ్మెల్యే చైర్మన్ విడివిడిగా నిర్వహిం చారు. ఎమ్మెల్యే అధ్వర్యంలో అనుచరులు రక్తదాన శిబిరం నిర్వహిం చారు. చైర్మన్ మున్సిపల్ కార్మికులకు దుస్తులను పంపిణీ చేశాడు. తనను పార్టీ లోకి ఆహ్వానించిన అమంచికి కృతజ్ఞతలు తెలిపి పది రోజుల సమయం





కావాలని కోరిన మచానురు చంద్ర నిర్ణయం ఏ విధంగా ఉంటుందో ఈ విషయాలపై రాజకీయ పలు మార్పులపై చర్చ అంశ నియంగా మారింది.